విశాలాంధ్ర ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

జిల్లాలో 332 కోట్ల ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర-చాట్రాయి: ఏలూరు జిల్లాలో 25 వేల 157 మంది రైతుల వద్ద 1,72, 400 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలో 332 కోట్ల రూపాయలు వేసినట్లు తెలుగురైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద "రైతన్నా! మీకోసం" కార్యక్రమాన్ని వీఏఏ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించగా మోరంపూడి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసి కాటా వేసిన 24 గంటల్లో రైతు ఖాతాకు డబ్బులు జమ చేస్తూ సరికొత్త చరిత్రను సృష్టించిందన్నారు. చాట్రాయి మండలంలో 18 వందల ఇరవై మూడు మంది రైతులు దగ్గర 11,800 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 21 కోట్ల 94 లక్షలు రైతులు ఖాతాలో వేసినట్టు తెలిపారు. కృష్ణారావుపాలెం ఎంపీటీసీ చింతగుంట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులందరూ పాస్ బుక్ కు ఆధార్ ను తప్పనిసరిగా లింక్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ ఎం ఎం టీ కన్నమ్మ, ఐ సీ ఆర్ పీ మాధవి, పరసా శ్రీనివాస రావు, గవర వెంకటేశ్వర రావు, కంచు నరసింహారావు, బాల్ద రామకృష్ణ, కటకం రాంబాబు,చేనుబోయిన అప్పారావు, అచ్చన మల్లిఖార్జునరావు, బొట్టు దుర్గారావు, బన్నే శ్రీను, రైతులు, పీపీసీ సిబ్బంది, వీ ఏ సీ ఎస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

వేగంగా రహదారి నిర్మాణం

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం నుంచి టి.సి. హెచ్.ఆర్.పాలెం, కొనిజర్ల, ధర్మాజీగూడెం వరకు నిర్మిస్తున్న రహదారి నిర్మాణపు పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు 5 కిలోమీటర్ల మేర రూ.3.80 కోట్ల నాబార్డ్ నిధులతో రహదారి నిర్మాణం జరుగుతున్నది. ఎన్నో ఏళ్లగా మరమ్మతుకు గురై రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉన్నా ఈ రహదారిని నిర్మించడంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు మంజూరు చేయించారు.రోడ్డు నిర్మాణపు పనులపై ఎమ్మెల్యే చూపుతున్న శ్రద్ధతో పనులు వేగంగా జరుగుతున్నాయి. రహదారి పనులు చురుకుగా సాగుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పనులు పర్యవేక్షణ చేస్తున్న పంచాయతీరాజ్ ఏఈ విజయ్ గోపాల్ తెలిపారు.

లింగపాలెం మండల పరిషత్ ఆఫీసర్‌గా రంగనాయకమ్మ

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండల పరిషత్ కార్యాలయానికి జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ అధి కారిణిగా డి. రంగ నాయకమ్మ నియమితు లయ్యారు. ప్రభుత్వం ఈ పోస్టులను కొత్తగా ఏర్పాటు చేసింది. గ్రామ సచివాలయాల పర్యవేక్షణ నిమిత్తం ఈ పోస్టులను కేటాయించారు.దీనిలో భాగంగా రంగనాయకమ్మ నియ మితులయ్యారు.ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని అన్నారు. ఉంగుటూరు మండలం రాసూరు పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శిగా పనిచేస్తున్న ఈమెను ఈ పోస్టులో నియమించారు.

ఉంగుటూరులో రైతన్న మీకోసం

విశాలాంధ్ర-ఉంగుటూరు: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతన్న మీకోసం సర్వే జరుగుతుందని ఉంగుటూరు వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతులకు, కౌలు రైతులకు రైతన్న మీకోసం కార్యక్రమం పై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ..రైతుల కోసం పంచ సూత్రాలు పథకంపై రైతులకు విధివిధానాల గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బందారు సింధు మధుబాబు, బిజెపి జిల్లా నాయకురాలు అడపా శోభారాణి, వ్యవసాయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - ఉంగుటూరు: దివ్యాంగులలో కూడా అంతర్గతంగా ఏదో ఒక అంశంలో ప్రతిభ దాగి ఉంటుందని దానిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గుర్తించి ప్రోత్సహించాలని ఉంగు టూరు ఎంపీడీవో గంజి రాజ్ మనోజ్ అన్నారు. బుధవారం ఉంగుటూరు హై స్కూల్‌లో ఉన్న దివ్యాంగుల భవిత పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. వికలాంగులకు సంబంధించి 1803 పెన్షన్లను, వారి ఇంటి వద్దకే వెళ్లి ఉదయమే అందిస్తున్నట్టు తెలిపారు. దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ నిమ్మగడ్డ రవీంద్ర భారతి, ఉంగుటూరు గ్రామ సర్పంచ్ బందారు సింధు మధుబాబు, హై స్కూల్ హెచ్ఎం రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన ఘటన జంగారెడ్డిగూడెం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై వీరప్రసాద్ కథనం ప్రకారం జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి కి చెందిన నబిగిరి వెంకటేశ్వరరావు (62) చేపలు పడుతూ జీవనం సాగిస్తుంటాడు. స్థానిక ఎర్రకాలువ జలాశయం లోకి చేపల వేటకు వెళ్ళాడు. దోనెపై కూర్చొని చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు వెంకటేశ్వరరావు నీటిలో పడి మృతి చెందాడు. ఎంతసేపటికి అతను ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు జలాశయం వద్దకు వెళ్లి చూడగా ధోనెపై ఎవరూ లేకపోవడంతో తోటి మత్స్య కారులకు విషయం చెప్పారు. వారంతా పడవల సాయంతో వెళ్లి గాలించగా చేపల వలలో చిక్కుకొని వెంకటేశ్వరరావు మృతదేహం కనిపించింది. దీంతో వారు జంగారెడ్డిగూడెం పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. వెంకటేశ్వరరావు భార్య గంగారత్నం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

లక్కవరంలో రైతన్న మీకోసం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రైతు సేవ కేంద్రంలో రానున్న సార్వా, దాళ్వా సీజన్‌కి సంబంధించి ప్రణాళిక సిద్ధం చేసేందుకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టామని, అందులో భాగంగా లక్కవరం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సి.పవన్ కుమార్ ,పశుసంవర్ధకశాఖ డాక్టర్ భీమేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించినట్టు జంగారెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు . ప్రభుత్వం తెలిపిన పంచ సూత్రాలను రైతులకు తెలియజేస్తూ రానున్న కాలంలో జీవీఏ పెరగడానికి గ్రామంలో చేపట్టవలసిన పనులను రైతుల సమక్షంలో చర్చించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర -దెందులూరు: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం బుధవారం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొవ్వలి భవిత కేంద్రంలో దెందులూరు మండల విద్యాశాఖ అధికారి ఏవిఎస్‌వి ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులలో అంతర్గతంగా అద్భుతమైన నైపుణ్యాలు ఉంటాయని, వాటిని గుర్తించి వెలికి తీయాల్సిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పై ఉందన్నారు. ఈ సమావేశంలో భవిత కేంద్ర ఉపాధ్యాయినిలు హేమలత, శ్రీదేవి విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మద్యమా...మజాకా

- ఇళ్ల మధ్యే దుకాణం
- ఏడాదిగా సాగుతున్న వైనం
- రోడ్ల పక్కనే నిలుపుతున్న వాహనాలు
- ఇబ్బందుల్లో మహిళలు, విద్యార్థులు
- చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - కుక్కునూరు : కుక్కునూరు మండల కేంద్రంలో ఉన్న మద్యం దుకాణంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏడాది క్రితం ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.అప్పట్లో అధికారులకు ఇళ్ల మధ్య మద్యం వద్దంటూ పలుసార్లు మొర పెట్టుకున్నా ఏ మాత్రం ఫలితం లేకుండా పోయింది.అయినప్పటికీ ఏడాదిగా ఇళ్ల మధ్యే దుకాణం కొనసాగుతున్నది. దుకాణం చుట్టపక్కల ఇళ్లు ఉండటంతో మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఓ వైపు మందు బాబులు తాగిన మద్యం సీసాలు,నీళ్ల సీసాలు,తినుబండారాలు వెంట తీసుకొచ్చిన వ్యర్థ పదార్థాలను అక్కడే పడేయడంతో చెత్త పేరుకు పోతుందని చుట్టపక్కల వారు వాపోతున్నారు. దీంతో నిల్వ ఉండి పేరుకుపోయిన చెత్తతో దుర్గంధం వెదజల్లడంతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దుకాణం వద్దే కొంత మంది మందు బాబుల మధ్య గొడవలు కూడా జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తప్ప తాగి మందు బాబుల అరుపులు,కేకలతో ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణాన్ని రాత్రి సమయంలో మూసివేసిన కూడా కొంతమంది మందుబాబులు అక్కడే మకాం పెట్టి చుట్టపక్కల ఇండ్లల్లో ఉన్న వారికి భంగం కలిగిస్తున్నట్టు కూడా ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.కాగా మరోవైపు దుకాణం వద్దకు వచ్చిన వాహనదారులు రోడ్ల పక్కనే వాహనాలను నిలివేయడంతో రాకపోకలకు కూడా ఇబ్బంది కలుగుతుందని పలువురు వాపోతున్నారు. నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న మద్యం దుకాణంపై ఎక్సైజ్ శాఖ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు, చర్యలు చేపడుతున్నారన్న విమర్శలు కూడా వెల్లువెత్తున్నాయి.ఇండ్లు, పాఠశాలలు, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల మధ్య నే ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తక్షణమే ఎత్తివేయాలని ప్రజలు, మహిళలు, విద్యార్థులు,పలు పార్టీల, సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఎస్సీ బాలుర వసతి గృహంపై వివక్షత

- తక్షణమే వసతి గృహ సమస్యలను పరిష్కరించాలి
- ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు శివకుమార్ డిమాండ్

విశాలాంధ్ర-ఏలూరు : విద్యను అభ్యసించడానికి గ్రామాల నుండి వస్తున్న ఎస్సీ విద్యార్థుల వసతి గృహంపై అధికారులు వివక్షత చూపించడం సరికాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.శివకుమార్ విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఏలూరులోని సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తుంటే ఆ వసతి గృహంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఏఎస్ఆర్ స్టేడియం వద్ద గల ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ తన బృందంతో కలిసి సందర్శించారు. వసతి గృహంలో ఉన్న సౌకర్యాలపై ఆరా తీసిన శివకుమార్ అక్కడున్న డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం స్వయంగా డ్రైనేజీలో దిగి మురుగును పరిశుభ్ర పరచడమే కాకుండా డ్రైనేజీలో ఉన్న మద్యం బాటిళ్లను మీడియాకు చూపించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉంటున్న అనేక మంది విద్యార్థులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. వసతి గృహంలో భోజన సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని, సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యారని విద్యార్థులు పేర్కొన్నారు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల హాస్టల్లోకి ప్రతినిత్యం స్థానికేతరులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని శివకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల వసతి గృహ విద్యార్థులు తప్పుడు మార్గంలో పయనించే అవకాశం ఉందని శివకుమార్ అభిప్రాయపడ్డారు. ఇవన్నీ హాస్టల్ వార్డెన్ కి తెలిసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే వారిపై అసభ్య పదజాలంతో దూషించడం అతని పనితీరుకు అద్దం పడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో విద్యార్థులతో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని శివకుమార్ హెచ్చరించారు.

జర్నలిస్టులకు హెల్మెట్లు పంపిణీ

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్లు ఇచ్చిన పదం వెంకటకృష్ణకి అభినందనలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. మంగళవారం రాత్రి జీలుగుమిల్లి లో జి ఆర్ కె గెస్ట్ హౌస్ వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జర్నలిస్టులు విధి నిర్వహణలో ప్రయాణించినప్పుడు హెల్మెట్లు కలిగి ఉంటే మంచిదని అన్నారు. యువత ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెంకు చెందిన జర్నలిస్టులకు సుమారు 75 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి. క్రాంతి కుమార్, ఎంపీపీ కె. పోచమ్మ, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఎంపీటీసీ నాలి శ్రీను, కూటమి నాయకులు బుడిపుటి చిరంజీవి, పసుపులేటి ప్రసాదు, దుర్గా రావు ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండల అభివృద్ధి ప్రధాన లక్ష్యం అని ఎంపీపీ గంజిమల రామారావు పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారి శాఖలలో జరుగుతున్న అభివృద్ధి, సమస్యలపై వివరించారు. కన్నాపురం ఎంపీటీసీ బాజీ మాట్లాడుతూ కన్నాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులు త్రాగడానికి మంచినీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని నాలుగు నెలలుగా సమస్య పరిష్కారం కాలేదని మండల విద్యాశాఖ అధికారి-2 వెంకటేశ్వరరావు పై ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో కిరణ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళి స్పందిస్తూ గోదావరి మంచినీరు పైప్ లైన్ ద్వారా విద్యార్థులకు త్రాగునీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ రామారావు మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి తాను కృషి చేస్తున్నానని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గత నవంబర్ నెలలో ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాధపురం గ్రామానికి వచ్చిన తరుణంలో కొయ్యలగూడెం మండలం గంగన్నగూడెం, తిమ్మన కుంట, కిష్టం పాలెం, గంగవరం గ్రామాలకు చెందిన ప్రజలు తమ గ్రామానికి రహదారులు నిర్మించాలని కోరడంతో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈ గ్రామాలలో నూతన రహదారులు నిర్మించడానికి ఆదేశాలు వచ్చాయని ఎంపీడీవో తెలపగా , ఎంపీపీ , వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, గంట శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవోలు సతీష్, సురేష్, ఆర్ఐ రేణుక, పలు గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర-పెదపాడు: పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో 'రైతన్న మీకోసం.' వర్క్ షాప్ లో బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అప్పనవీడు రైతు సేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లా డుతూ వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల సిబ్బంది రైతుల ఇళ్లకు వెళ్లి ఆధునిక వ్యవసాయ పద్ధతులతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధనతో ' రైతులకు అవగాహన కలిగించడం రైతన్న మీకోసం.' కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు.మరింత విస్తీర్ణంలో ప్రకృతి సాగుచేసేలా రైతులలో అవగాహన పెంచాలని వ్యవసాయాధికారులు కలెక్టర్ ఆదేశించారు. సాగులో యాంత్రీకరణను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, జిల్లాలో 60 డ్రోన్లను రైతులకు అందించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు,వ్యవసాయంలో సాంకేతికత, ఆహార శుద్ధి తదితర అంశాలను ప్రతీ రైతు వినియోగించుకునే విధానాలపై రైతుల ఇంటివద్దకు వెళ్లి ప్రతీ రైతుకు వ్యవసాయ, అనుబంధాల రంగాల సిబ్బంది 15 రోజులపాటు తెలియజేశారన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా, తహసీల్దార్ కృష్ణజ్యోతి, ఎంపిడిఓ, ఏడిఏ అనిల కుమారి,ఎంఏ ఓ షేక్ ఇమామిఖాసిమ్,ఏరువాక కేంద్రం ఏలూరు శాస్త్రవేత్త ఎన్ నాగేంద్రబాబు, పెదపాడు మండల నాయకులు రవి,గుప్తా అనిల్, వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచ సూత్రాలను రైతులు పాటించాలి

విశాలాంధ్ర - ఉండి : రైతుల అభివృద్ధి ,సంక్షేమం నిమిత్తం ప్రభుత్వం నిర్దేశించిన పంచ సూత్రాలను రైతులంతా తప్పక పాటించాలని మండల వ్యవసాయ అధికారి నిమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రం నందు రైతన్న మీకోసం వర్క్ షాప్ బుధవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉండి వర్క్ షాప్ లో వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం నిర్దేశించినటువంటి పంచ సూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, మరియు ప్రభుత్వం నుంచి మద్దతు ఈ ఐదు అంశాల గురించి రైతులకు వివరించారు. మండల తెలుగుదేశం అధ్యక్షులు కరిమెరక నాగరాజు మాట్లాడుతూ ఉండి మండలంలో 3012 మంది రైతులకు అన్నదాత సుఖీభవ మరియు, కిసాన్ ద్వారా రెండు కోట్ల పదిలక్షల రూపాయలు మొదట విడుదల ఆగస్టు నెలలోనూ మరియు రెండో విడతగా నవంబర్ నెలలోనూ రైతులు అకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. పొత్తూరి వెంకటేశ్వరరాజు, ముదునూరి కృష్ణంరాజు మాట్లా డుతూ రైతులకు ధాన్యం తోలిన 24 గంటల్లోపే వారి అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి సెక్రెటరీ మావుళ్ళు, ఉండి ఎంపీటీసీ సభ్యులు కునుకు రమాదేవి, నీటి సంఘం అధ్యక్షులు సాయి లచ్చిరాజు, కరిమెరక శ్రీను, కాగిత బుజ్జి, సతీష్ రాజు, గాంధీరాజు, రైతులు పి.రాము, పత్తివాడ శ్రీను, .రమేష్, ఇల్లాపు అప్పాజీ, వ్యవసాయ సహాయకులు లావణ్య,చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించాలి : జేసీ

విశాలాంధ్ర- తణుకు: రైతులు వ్యవ సాయం, పాడి పరిశ్రమ, ఆక్వా హార్టికల్చర్‌లో నూతన సాంకేతికను జోడించి ఆదాయం పెంచే విధంగా కృషిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. స్కిన్నేరిపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు.

సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన పంటలు పండించాలని రైతులకు సూచించారు. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం పొందేలా జాగ్రత్తలు పాటించాలని, డ్రోన్లు ఉపయోగించి పెట్టుబడులు తగ్గించుకోవా లన్నారు. దిత్వ తుఫాన్ వల్ల కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు తమ ధాన్యాన్ని తడవకుండా భద్రపరచుకోవాలని రైతు సేవా కేంద్రాల వద్ద సొసైటీల వద్ద బరకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం రేషన్ షాపులను తనిఖీ చేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంచాలకులు రమేష్, తహసీల్దార్ దశక వంశీ, వ్యవసాయ శాఖ అధికారి టి.రాజేష్ ప్రజా ప్రతినిధులు గ్రామ సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, BALE VENKATARAMANA (New Name), W/o Yedukondala Venkata Sakkuraju, Previously Called GANTASALA RAMANA (Old Name), Resident of H.No:2-69, Pathuru, Thokalapalle, Nidamarru Mandal, Eluru Dist, Pin-534406, ANDHRA PRADESH. I have changed my name from GANTASALA RAMANA (Old Name) To BALE VENKATARAMANA (New Name) for all practical purposes.

CHANGE OF NAME

I, GOLUGURI REKHA (New Name), W/o Poondla Kundan Sukumar, Previously Called MITTAPALLI REKHA (Old Name), Resident of D.No:27-17-55/16, ASR Nagar, Opp ASR Kalyana Mandapam, Sivaraopeta, Bhimavaram, W.G.Dt, Pin-534202, Andhra Pradesh. I have changed my name from MITTAPALLI REKHA (Old Name) To GOLUGURI REKHA (New Name) for all practical purposes.

రైతు సంక్షేమమే ధ్యేయం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -పెనుగొండ: రైతుల సంక్షేమమే ధ్యేయంగా వారి నికర ఆదాయం పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.బుధవారం పెనుగొండ మండలం పెనుగొండ గ్రామ టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రైతన్నా మీకోసం .. గ్రామస్థాయి కార్యాచరణ సమావేశానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతుల, సంక్షేమం కోసం పి.ఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రెండు కలిపి రెండు విడతలో రూ.7 వేలు చొప్పున మన జిల్లాలోని ఒక లక్ష 3 వేల మంది రైతులకు రూ.69 కోట్ల 70 లక్షలు రైతుల ఖాతాలో జమ చేసినట్టు తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్‌కు 5 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గత రబీ సీజన్లో 5 లక్షల మెట్రిక్ టన్నులు కొనాలని మొదట నిర్ణయించి, టార్గెట్ అయిపోయినా ఇంకా పంట మిగిలి ఉందని రైతులను దృష్టిలో ఉంచుకుని దాన్ని కూడా కొనుగోలు చేయాలని లోకల్ లీడర్స్, ఎమ్మెల్యేలు, జిల్లా యంత్రాంగం అభ్యర్థన మేరకు ప్రభుత్వం ఏడున్నర లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలుచేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఆర్డీవో దాసిరాజు, సర్పంచ్ నక్క స్వామి శ్యామల, నీటి సంఘం ప్రెసిడెంట్ జక్కం శెట్టి సత్యనారాయణ, మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త శ్రీనివాసరావు, జె.ఎస్.పి నాయకుడు శ్రీనివాసరావు, కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు ఎక్కడ?

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : దోమల బారి నుండి ప్రజా ఆరోగ్యాలను రక్షించాలని కొయ్యలగూడెం మండల ప్రజలు కోరుతున్నారు. మండలంలో వివిధ గ్రామాలలో రాత్రి పగలు తేడా లేకుండా దోమలు విజృంభిస్తూ ప్రజలను కుట్టడం వలన ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు, పంచాయతీల అధికారులు, దోమల మందు (మిలాదిన్) పిచికారి ప్రతి ఏటా జూలై నెల నుండి డిసెంబర్ నెల వరకు గ్రామ పంచాయతీల పరిధిలో గల గ్రామాల పురవీధులలో మిలాదిన్ కలిపిన మిశ్రమాన్ని ఫాగింగ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మిలాదిన్ పిచికారి చేయడంతో దోమల విజృంభణ తగ్గుతుంది. జూన్ నెల నుండి వాతావరణంలో మార్పులు వస్తే ప్రజలకు విష జ్వరాలు ఎక్కువగా విజృంభించి ప్రజా ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నాయి. ఒకపక్క వివిధ పంచాయతీల లో డ్రైనేజీలు పూడిక తీయకపోవడం వలన కూడా దోమలు ఎక్కువై ప్రజలపై దాడికి దిగుతున్నాయనడంలో సందేహం లేదు. దోమలు కుట్టిన వెంటనే దద్దుర్లు వచ్చి దురదలు ఎక్కువగా వస్తున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. వాతావరణంలో మార్పు రావడంతో మండలంలో ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, దగ్గు, వంటి విష జ్వరాలు శరీరంలోకి వచ్చి పలు ఇబ్బందులకు గురవుతున్నారు. దోమల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అన్నదాతల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర-భీమడోలు: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పంచసూత్రాలు అన్నదాతల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని ఉంగు టూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. బుధవారం భీమడోలు మండలం గుండుగొలను రైతు సేవా కేంద్రం వద్ద "రైతన్నా మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వర్క్ షాప్‌లో ఎమ్మెల్యే ధర్మరాజు పాల్గొన్నారు. వ్యవసాయశాఖ అధికారులు, ఆర్ఎస్‌కె సిబ్బంది పర్యవేక్షణలో రైతులతో సమావేశమై ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాతావరణ మార్పులకు తట్టుకునేలా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అత్యవసరం అని పేర్కొన్నారు. రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించి, పంచసూత్రాల అమలుకు అవసరమైన మార్గదర్శకత్వం ఇవ్వడానికి ఈ వర్క్‌షాప్ ఎంతో కీలకమని తెలిపారు. ధాన్యం కొనుగోలు ఎటువంటి అంతరాయం లేకుండా జరగడం, సకాలంలో డబ్బులు జమ చేయడం, సబ్సిడీపై యంత్రపరికరాలు, డ్రోన్ల పంపిణీ, లాభదాయక పంటల ప్రోత్సాహం, సాంకేతికతను వ్యవసాయంలో అనుసంధానం చేయడం వంటి పలు సంస్కరణలను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు అగ్రికల్చర్ ఏడీ ఉషారాజకుమారి, ఏవో ఉషారాణి, గుండుగొలను సొసైటీ అధ్యక్షులు సిరిబత్తిన కొండబాబు, ఏఎంసీ ఛైర్మన్ శేషపు శేషగిరి, మండలం జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

గౌతమి ఆసుపత్రి ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర - గణపవరం: తాడేపల్లిగూడెం గౌతమి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు గణపవరం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి లక్ష్మీ ఫైనాన్స్ అధినేత సూరెడ్డి శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం గణపవరం శ్రీ కన్యకా పరమేశ్వరి వర్తక సంఘ భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని 150 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేసినట్లు తెలిపారు. తాడేపల్లిగూడెంలో గౌతమి హాస్పిటల్స్ వారు అతి తక్కువ ధరల్లో కార్పొరేట్ వైద్యం నిర్వహిస్తున్నారని మొదటి మూడు నెలలు ఓపి ఉచితంగా చూడబడినని మందులపై 10 శాతం డిస్కౌంట్ ఇస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ యర్ర మాధురి డాక్టర్ ఏజర్ల శ్వేతశ్రీ డాక్టర్ మంత్రి వినోద్ డాక్టర్ తాడేపల్లి వంశీ హాస్పటల్ యాజమాన్యం నక్క రామకృష్ణ ఎస్ శ్రీనివాసరావు కె సత్యనారాయణ ప్రకాష్ రావు జి శ్రీనివాస్ వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల వారు హాస్పటల్ వారు అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని సూరెడ్డి శ్రీనివాసరావు కోరారు.

గామ రెవిన్యూ అధికారి ఖాదర్ మృతి

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీ గూడెం గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న పటాన్ ఖాదర్(50) రెండు నెలల నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ధర్మాజీగూడెంలోని రెవెన్యూ కార్యాలయంలో డ్యూటీ చేస్తుండగా ఆకస్మికంగా అనారోగ్యానికి గురవటంతో ఆసుపత్రిలో చేర్పించారు.తలలో నరాలు తెగటం వల్ల అనారోగ్య బారిన పడినట్లు డాక్టర్ల ధ్రువీకరించారు. లింగపాలెం మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు ఈయన మృతి పై తీవ్ర విషాదాన్ని వ్యక్తం చేశారు. లింగపాలెం తహసిల్దార్ నజీముల్లాషా,రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ నాగబాబు,రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సుధీర్, సీనియర్ అసిస్టెంట్ మాణిక్యాలరావు, జూనియర్ అసిస్టెంట్ నిరీక్షణ,గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ నాయకులు శ్రీను,గోపి, రంగారావు, లక్ష్మీనారాయణ, రాంబాబు తదితరులు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. మృతిచెందిన రెవిన్యూ అధికారి ఖాదర్కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

బోధ వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రజలు బోధ వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండాలని చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్ ఎ ప్రసాద్ తెలిపారు. మండలంలోని టి నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గండిగూడెం, బొర్రంపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బొర్రంపాలెం లలో బోధ వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షల నమూనాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా డి ఎమ్ హెచ్ ఓ, డి ఎమ్ ఓ ఆదేశాల మేరకు చింతలపూడి సబ్ యూనిట్ పరిధిలో మండలానికి రెండు చెప్పున రక్త పరీక్షల నమూనాలను తీస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం చింతలపూడి సబ్ యూనిట్ పరిధిలో 8 డెంగీ కేసులు నమోదు కాగా మలేరియా పూర్తిగా అదుపులో ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ హెచ్ ఎ కె శ్రీనివాసరావు, హెల్త్‌అసిస్టెంట్ లు ఎస్ అమరేంద్రబాబు, పి. శివప్రసాద్, ఎమ్ ఎల్ హెచ్ పి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నాయని మండల వ్యవసాయ అధికారి గౌరీ దేవి తెలిపారు. దిత్వా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతుల వద్దనుండి ధాన్యం సేకరణ వేగవంతంగా జరుగుతుందని అన్నారు. మండల వ్యాప్తంగా 11 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా బుధవారం నాటికి సుమారు 12826 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని ఆమె తెలిపారు. గ్రామస్థాయిలో అధికారులు రైతులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ తేమశాతం సరిపోయిన ధాన్యాన్ని త్వరితగతిన దగ్గర్లో ఉన్న మిల్లర్లకు తరలిస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు ఎదురయ్యే ఇబ్బందులు ఉంటే మీ గ్రామాల్లో ఉన్న అధికారులను సంప్రదించాలని కోరారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకొని మద్దతు ధర పొందాలని కోరారు.

దివ్యాంగులకు సహకారమందిస్తా : డాక్టర్ సుమంత్

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం దుద్దుకూరులో బుధవారం ఎంపీపీ పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవరపల్లి ఎంఈఓ కేఆర్ ఎస్ వి బి అప్పారావు దేవరపల్లి సుమంత్ మల్టీపర్పస్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కే సుమంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యం కలిగి ఉండాలని అన్నారు దివ్యాంగులకు ఏ విధమైన సహకారం కావాలన్నా తాను ముందు ఉంటానని డాక్టర్ సుమంత్ వెల్లడించారు దేవరపల్లి మండలంలో వివిధ గ్రామాల నుండి 150 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరు ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎస్.నీలిమ, డిసర్వీస్ ఫౌండేషన్ అధినేత ఎం.మోషే రాజు ఫౌండేషన్ తరపున 35 మందికి బహుమతులు భోజన వసతి ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర నిర్వాహకులు పిద్దిరాజు, టీ. రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగు నివారణకు వేలం ప్రైమ్

విశాలాంధ్ర-గోపాలపురం : పొగాకు పంటలలో కంటికి కనబడకుండా రైతులకు దిగుబడిని తగ్గించే నులిపురుగు(వేరు కాయ) సమస్యను రైతులు గుర్తించి అధికారులు సూచించే మందులు వాడి నివారణ చర్యలు చేపట్టాలని బయ్యర్ కంపెనీ సి సి ఎం ప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని వాదాలకుంట గ్రామంలో బాయర్ కంపెనీ ఆధ్వర్యంలో పొగాకు పంటల సాగులో పురుగు మందుల వాడకంపై అవగాహన కార్యక్రమం రైతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా బయ్యర్ కంపెనీ ప్రతినిధి ప్రసాద్ మాట్లాడుతూ పొగాకు పంటలలో రైతుల కంటికి కనబడకుండా పొగాకు పంట దిగుబడిని తగ్గించే ప్రధానమైన సమస్య నులిపురుగు(వేరు కాయ) సమస్య అన్నారు. ఈ సమస్య నివారణకు రైతులు పొగనాట్లు నాటిన బోదుల మధ్య మట్టిని దున్నకుండా ఉండాలని తెలిపారు, ఈ సమస్య పరిష్కారానికి బాయర్ కంపెనీ ప్రభుత్వ అనుమతులతో రూపొందించిన వేలం ప్రైమ్ మందులు వాడి పంటలో వచ్చే నులిపురుగు సమస్యను నివారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ సాయి ఏజెన్సీస్ ప్రతినిధి వై.శ్రీనివాస్ , రైతులు జొన్నలగడ్డ రాంబాబు, కాకర్ల శ్రీరామ్, ఉండవల్లి వెంకటేశ్వరరావు, గెడా అమ్మన బాబు, మొగలపు కేశవరావు, ఆచంట రాజు కొడమంచిలి సోమరాజు, పలువురు రైతులు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

7న కోట సత్తెమ్మ వారికి తృతీయ వార్షిక బోనాలు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : మార్గశిర పౌర్ణమి నుండి చవితి వరకు అతి వైభవంగా జరగనున్న నిడదవోలు కోటసత్తెమ్మ వారి తిరుణాళ్ళ మహోత్సవాలకు డిసెంబర్ 7వ తేదీ ఆదివారం రాజమండ్రి నుంచి శ్రీ కోట సత్తెమ్మ తల్లికి తృతీయ వార్షిక బోనాలు సమర్పిస్తున్నట్లు అఖిల భారత తెలుగు సేన ఆంధ్ర ప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు, హిందూ చైతన్య వేదిక జిల్లా మహిళా ప్రముఖ్ ఆది లక్ష్మి చెప్పారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భాగంగా తమ ఇంటి నుంచి చీర, సారె, కలశము, సామూహికంగా బోనాలతో అమ్మవారికి సంప్రదాయ పద్ధతిలో పసుపు కంకుమలను సమర్పిస్తున్నట్లు చెప్పారు. భక్తులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక ,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, అనపర్తి శాసన సభ్యుడు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజులు ఆత్మీయ అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిపాటి స్వర్ణరజని మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో మహిళలంతా విరివిగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జి. వీరభద్రరావు, పాయిబోయిన రాజరాజేశ్వరి, ఎ. మీనాక్షి రెడ్డి, పాశర్లపూడి లక్ష్మీనారాయణ, రుషి, రవిశంకర్ ,జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా హనుమద్వ్రతం

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక అనపర్తిలో బ్రాహ్మణ రేవులో కొలువుతీరిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి బుధవారం హనుమద్వ్రతం, పురస్కరించుకుని పురోహితులు నాగదేవర వెంకటేశ్వర్లు వాసు శర్మ ఆధ్వర్యంలో పండితులచే మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. 32 రకాల ద్రవ్యాలతో భక్తులచే వారి స్వహస్తాలతో శ్రీ ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహానికి వేదమంత్రాలు నడుమ అభిషేకం నిర్వహించుకున్నారు. తొలుత ఉదయం నుంచి ఉదయం నుంచి సామూహిక పూజా కార్యక్రమం నిర్వహించి పెద్ద ఎత్తున నిర్వహించి పెద్ద ఎత్తున అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారి దర్శనం తీర్థ ప్రసాదల పంపిణీ చేశారు.

దివ్యాంగులు ఉన్నతస్థితికి చేరాలి

విశాలాంధ్ర - తాళ్లపూడి : మారుతున్న ఆధునిక యుగం లో అంగవైకల్యం లేని సంతతి కలిగే విధంగా వైద్య సేవలు కూడా మారాలని, అంగవైకల్యంను లెక్క చెయ్యకుండా ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకుని విద్యను అభ్యసించి ఉన్నతి స్థితి కి చేరాలని పలువురు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వేగేశ్వరపురం భవిత సెంటర్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందచేశారు. ఎంఈఓ బాలామణి, రెండవ ఎం.ఈ.ఓ నెహ్రూజి, సంస్థకు చెందిన ఉపాధ్యాయులు రమేష్ బాబు, ఇంచార్జి ప్రిన్సిపాల్ గౌరినాథ్, హృదయాలయ స్కూల్ ఫౌండర్ విశాల, ఐ.ఈ.ఆర్.పి టీచర్లు వెంకతరత్నం, రత్నాబాయి, క్రాంతికుమార్, ఫిజియోథెరపిస్టు వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఏఎంసి చైర్మన్ బ్రహ్మ రాజు

విశాలాంధ్ర- నల్లజర్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తూర్పుగోదా వరి జిల్లా నల్లజర్లలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమానికి బుధవారం విచ్చేశారు. ఈ సందర్భంగా గోపాలపురం ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిశారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర - నల్లజర్ల : కార్యకర్తలకు అండగా ఉంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి కార్యకర్తలకు తెలియజేశారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలని తొలిసారిగా 1200 మంది కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తల కష్టాలను తెలుసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో తీవ్రమైన కష్టాలను ఎదుర్కొని కేసులు భరించి తన వెనుక నిలబడిన కార్యకర్తలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. కార్యకర్తలకు కష్టం వస్తే తాను అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. కార్యకర్తలకు ఎటువంటి ప్రమాదాలు జరిగినా ప్రమాద బీమా కింద ఐదు లక్షల రూపాయలు చెక్కును అందజేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, మండల పార్టీ అధ్యక్షులు తాతిని సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, పసుమర్తి రతీష్, జమ్ముల సతీష్, రావిపాటి వెంకటరమణ, నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, ఎలమాటి సత్యనారాయణ, ఐటీడీపీ కొత్తపల్లి భరత్ , దేవరపల్లి. నల్లజర్ల. గోపాలపురం ద్వారకా తిరుమల మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు. సొసైటీ చైర్మన్లు. మండల టిడిపి అధ్యక్షులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

భవిత పాఠశాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి : విద్యాశాఖాధికారులు

విశాలాంధ్ర - రాజానగరం : దివ్యాంగులను ప్రోత్సహిస్తే అద్భుత విజయాలు సాధిస్తారని, ఈ నేపథ్యంలో వారిలో అంతర్లీనంగా దాగిన ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి వేదికలు దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారులు ఎం.రామన్నదొర, గుబ్బల జ్యోతి ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజానగరంలోని ఎంపీపీ నెంబర్ -1 పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకులకు ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు వికలాంగులు కాదని నేటి నుండి దివ్యాంగులు అని చెప్పారు. దివ్యంగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు,వారిలో దాగిన ప్రతిభను గుర్తించేందుకు భవిత పాఠశాల ఏర్పాటు చేస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు ధనలక్ష్మి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు, తోటి వారు ప్రేమానురాగాలు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. వారికి ప్రత్యేక తర్ఫీదు అందిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు. అనంతరం పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్,చక్రద్వారబంధం పాఠశాల టీచర్ బేగం, ఐఇఆర్పి టీచర్స్ సురేష్, ఇందిర గాంధీ,పాఠశాల ఉపాధ్యాయులు, దివ్యంగులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సీఎంకు వినతి

విశాలాంధ్ర -నల్లజర్ల : తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడానికి బుధవారం నల్లజర్ల గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా గోపాలపురం నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గంలో దీర్ఘకాలంగా భూ సమస్యలు, స్మశాన వాటికలు, కోసం ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు.

ఘనంగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గోకవరం : భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. బాబు రాజేంద్ర ప్రసాద్ చిత్రపటానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ భారత దేశానికి మొదటి రాష్ట్రపతి అని, స్వాతంత్ర్య సమరయోధుడు, న్యాయవాది, పాత్రికేయుడు, పండితుడు అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, వీరాంజలి, పసల గణేష్, దేశాల నరేష్, కర్రి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

గాడి రాజ్ కమల్‌కు 14 రోజుల రిమాండ్

విశాలాంధ్ర-కోరుకొండ : దోసకాయలపల్లి గ్రామం కోరుకొండ మండలంలో జరిగిన పిల్లి ఆనంద్ హత్య కేసులో అతనికి వరసకు బావమరిది అయిన గాడి రాజ్ కమల్‌ను నరసింహ కిశోర్, ఎస్పీ, తూర్పు గోదావరి జిల్లా వారి ఉత్తర్వుల మేరకు, వై.శ్రీకాంత్, డిఎస్పీ, నార్త్ జోన్ వారి ఆధ్వర్యంలో వై.సత్య కిశోర్, ఇన్స్పెక్టర్, కోరుకొండ సర్కిల్ కెవి నాగార్జున, కోరుకొండ పోలీస్ స్టేషన్, సిబ్బంది సహకారంతో అరెస్ట్ చేసి, అతని వద్దనుండి మృతునికి చెందిన ప్యాషన్ ప్రొ మోటార్ సైకిల్, నిందితుడి దుస్తులు, హత్యకి ఉపయోగించిన కత్తి స్వాధీనం చేసుకున్నారు. మృతుడు తన భార్య విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని, మృతుడు తనపై చేతబడి చేయిస్తున్నాడని రాజకమల్ ఈ హత్య చేశానని తెలిపాడు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టు వారి ముందు ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించారు. మృతుని తల్లి, రక్తబందువులు మృతుని హత్య వెనుక మృతుని భార్య త్రివేణి ప్రమేయం కూడా ఉన్నదని అనుమానిస్తున్న పిదప, ఆ వైపుగా కూడా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దర్యాప్తులో మృతుని భార్య త్రివేణి ప్రమేయం ఉన్నదని వెల్లడైతే ఆమెపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకోనున్నారు.



పెద్దేవంలో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - తాళ్లపూడి : మెడికల్ కాలేజిల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ లో భాగంగా, జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కొవ్వూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త తలారి వెంకట్రావు ఆదేశాలతో పెద్దేవం లో వైకాపా నాయకులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేశారు. గ్రామంలో ఇప్పటి వరకు 4500 వరకు సంతకాల సేకరణ జరిపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలంటూ వైకాపా నాయకులు వినాదాలు చేశారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు బట్టు సుబ్బారావు, కోడి గంగరావు, నరాలశెట్టి రామకృష్ణ, బెజవాడ వీర్రాజు, వై.కృష్ణార్జునుడు, యాండపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

"స్క్రబ్ టైఫస్ వ్యాధి పై ఆందోళన వద్దు

డి.ఎం.హెచ్.వో డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తగిన చికిత్స అందుబాటులో ఉండడంతో పాటు ప్రజలు నిర్భయంగా ఉండవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం లోని కొద్ది జిల్లాల్లో "స్క్రబ్ టైఫస్" కేసులు నమోదవుతున్న ప్పటికీ, ఈ వ్యాధి సుత్సుగాముషి అనే కీటకం కుడితేనే సోకుతుందని తెలిపారు. ఈ కీటకం కుట్టిన ప్రదేశంలో ఎర్రటి మచ్చ కనిపించడం, ముఖ్యంగా పొలాలు, తోటలు, గుబురు చెట్లు ఉన్న ప్రదేశాలకు వెళ్లే వారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. పొడవైన చేతులు గల షర్టులు, ప్యాంట్లు వేసుకోవడం, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించడం ద్వారా కీటకం కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని సూచించారు. జ్వరం లేదా అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని పౌరులను విజ్ఞప్తి చేశారు.

రైతులతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర - నల్లజర్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లజర్ల రైతాంగం సాగు చేస్తున్న అంతర పంటలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి నుంచి సాగు చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కూటమి నాయకులు రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ముగ్గురికి బిరుదులు

విశాలాంధ్ర- కొవ్వూరు: పాటల రచయితగా ప్రతిభ కనబరిచినందుకుగాను కొవ్వూరుకు చెందిన ముగ్గురికి బిరుదులు లభించాయి. యువ రచయిత, ప్రముఖ కవి మద్దూరి నాగాదిత్య శ్రీనివాస్‌కు (మనాశ్రీ)కు కవనదురీణ బిరుదు, కొవ్వూరు డిప్యూటీ ఎంపీడీవో భోగ రాజు సూర్య ప్రకాష్ రావు మానవతా ప్రజ్ఞ, వాడపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.యుగంధర్ విద్యా తపస్వి బిరుదులు అందుకున్న సందర్భంగా ఎంపీడీవో టీవీవీ రమణ జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను అందజేశారు.



మనాశ్రీ పాటల పుస్తకం ఆవిష్కరణ.. ప్రముఖ కవి, అభ్యుదయ సాహిత్య సృష్టికర్త, రచయిత మన శ్రీ రచించిన పాటల పల్లకి సంకలనాన్ని రవీంద్రభారతిలో సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ, ప్రముఖ సినీ రచయిత తనికెళ్ల భరణి తదితరుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. సాంస్కృతిక శాఖ, అక్షజ్ఞ పబ్లికేషన్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత వల్లూరిపల్లి రమేష్, ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ కపర్ది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: దివ్యాంగు లైన సంతానం కారణంగా తల్లిదండ్రులు కలత చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం నుంచి అందవలసిన ఉపకార వేతనాలను, వారి సంరక్షణకు సంబంధించి, ఏ విధమైన సహాయ సహకారాలైనా అందించడానికి అందుబాటులో ఉంటానని పారా లీగల్ వాలంటీర్ కాకర్ల నాని దివ్యాంగులకు భరోసా కల్పించారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ను పురస్కరించుకుని, మండలంలోని మోర్త నెంబర్1. స్కూల్, భవిత స్కూల్ లో నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవ వేడుకల కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. తణుకు మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, జిల్లా అడిషనల్ జడ్జి ఆదేశానుసారం మండలంలోని కె.సావరం,చివటం, పాలంగి ,మోర్త ,గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మోర్త లో దివ్యాంగులకు పాటల పోటీలు నిర్వహించి, శారదా జ్యోత్స్న వారికి బహుమతులు గా కంచాలు, బౌల్స్ సెట్ స్వీట్స్ పంచి, అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ సక్సేనా రాజు, డి శారదా జ్యోత్స్న, ఉపాధ్యాయులు భాను, ఎల్ ఆర్ మూర్తి, కట్టా శ్రీనివాస్, పర్సన్స్ సాగర్, యామిని తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - బిక్కవోలు / రంగంపేట : బిక్కవోలు మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఫ్యామిలీ క్రిస్మస్ వేడుక" లలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల, గ్రామ కూటమి నాయకులు, బిక్కవోలు మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తూర్పుగోదావరి జిల్లా

రైతులకు సీఎం సత్కారం

విశాలాంధ్ర-దేవరపల్లి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నల్లజర్లలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అధిక ఉత్పత్తి చేసిన దేవరపల్లి మండలానికి చెందిన ముగ్గురు రైతులను ఘనంగా సత్కరించారు. దేవర పల్లి మండలం కురుకూరు గ్రామానికి చెందిన రైతు ఎలమాటి భాస్కరరావు, ఎర్నగూడెం గ్రామానికి చెందిన గద్దే మునేశ్వరరావుకు, దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన కాకర్ల హరిబాబును ఘనంగా సత్కరించారు. యలమాకి భాస్కరరావు కోకో పామాయిల్ పంటపై సాంకేతిక పద్ధతులు అనుసరించి అధిక దిగుబడులు సాధించడం, గద్దె మునేశ్వరరావు సాంప్రదాయ పద్ధతులతో వరి అధిక దిగుబడి సాధించినందుకు, కాకర్ల హరిబాబు ఏ విధమైన పురుగుమందులు వాడకుండా కేవలం సేంద్రీయ పద్ధతిలో వరి సాగు చేసి మంచి దిగుబడులను సాధించినందుకు ఈ సన్మానం చేశారు.

దివ్యాంగులను చిన్నచూపు చూడొద్దు

విశాలాంధ్ర - గోపాలపురం : దివ్యాంగులను చిన్నచూపు చూసేవారే నిజమైన మానసిక వికలాంగులని ఎంఈఓ జి. శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక గోపాలపురంలోని మండల భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రధానోపాధ్యాయులు టీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఎ. మహేశ్వరరావు హాజరై మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల సమాజం ఎప్పుడూ చిన్నచూపు చూడకూడదని వారిలో కూడా మంచి ప్రతిభ ఉంటుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో కూడా ప్రతిభను వెలికి తీయవచ్చు అన్నారు. సామాన్య బాలబాలికల కంటే దివ్యాంగులకు అనూహ్యమైన ప్రతిభ పాఠవాలు దాగి ఉంటాయని, వాటికి వెలికి తీయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ఎంఈఓల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ రమణ కవులూరు సునీత, కే. వీరభద్రం, అంబికా, శ్వేత ఉపాధ్యాయులు హిదైతుల్లా, అమలాపురపు వెంకటేశులు, పైడి సురేష్ బాబు, మెరపాల నాగేశ్వరరావు, సీఆర్పీ కొయ్య నాగరాజు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

నిడదవోలు వాకర్స్ క్లబ్‌కు అవార్డుల వెల్లువ

విశాలాంధ్ర - నిడదవోలు : భీమవరం వాకర్స్ కన్వెన్షన్‌లో వాకర్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 201 ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డ్స్ నైట్లో నిడదవోలు వాకర్స్ క్లబ్ లకు బెస్ట్ క్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ సెక్రెటరీ అవార్డులు వరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి ఉదయాన్నే నడకతో పాటు నడత ను తద్వారా సమాజ సేవకు విశిష్ట కృషి చేస్తున్న నిడదవోలు వాకర్స్ క్లబ్, వనిత వాకర్స్ క్లబ్ లకు బెస్ట్ క్లబ్, బెస్ట్ ప్రెసిడెంట్,బెస్ట్ సెక్రెటరీ అవార్డులు రావడం ఆనందమని వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ భాస్కర్ల రాజా రామ్మోహన్ రాయ్ అన్నారు. వాకర్స్ క్లబ్ దారపురెడ్డి ప్రతాప్ మాట్లాడుతూ ఈ అవార్డులు వాకర్స్ గ్రౌండ్‌లో నడుస్తున్న ప్రతి ఒక్క వాకర్‌కు వచ్చినట్లుగా భావిస్తున్నామన్నారు. నిడదవోలు వాకర్స్ క్లబ్ రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొని మరిన్ని అవార్డులు సాధించేలా కృషి చేస్తామన్నారు.ఈ అవార్డ్స్ నైట్లో గాంధీనగర్, డి.ముప్పవరం, తిమ్మరాజుపాలెం, బసిరెడ్డిపేట వాకర్స్ క్లబ్ లకు కూడా బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ సెక్రెటరీ బెస్ట్ క్లబ్ అవార్డుల లభించడం గమనార్హం అని అన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ సభ్యులు అవార్డు గ్రహీతలను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ వాకర్స్ శనగన కృష్ణమూర్తి, కే రంగారావు, మాజేటి నరసింహమూర్తి,మారిశెట్టి అమ్మిరాజు ఆలమూరి రాజశేఖర్, కాళ్ళ రాంబాబు, యోగ గురువు పొదుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యపానంతో కుటుంబాలు చిన్నాభిన్నం

విశాలాంధ్ర - రాజానగరం : మద్యపానం, ధూమపానం తో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఐఎస్టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గండేపల్లి శ్రీ లక్ష్మీ అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని వ్యతిరేకిస్తూ మండలం లోని తూర్పు గానుగూడెం గ్రామంలోని ఐఎస్టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యం లో మండల కేంద్రమైన రాజానగరంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. సాయిబాబా ఆలయం వద్ద ర్యాలీ చేపట్టి స్థానిక బస్టాండ్, ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. తూర్పు గానుగూడెం గ్రామ వీధుల్లో పర్యటించి మాదకద్రవ్యాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గండేపల్లి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ తమ కళాశాల చైర్మన్ కె.ఉపేంద్ర రెడ్డి,వైస్ చైర్పర్సన్ అనూష ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.రాజశ్రీ నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం.రామల్య, దుర్గ భవానీ,సాయి శ్రావణి, ఎం.కావ్య , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న దివ్యాంగులు

విశాలాంధ్ర - కడియం : దివ్యాంగులు ఆత్మవిశ్వాసంలో ఎవ్వరికీ తీసిపోమంటూ, అన్ని రంగాల్లోనూ రాణిస్తూ, స్ఫూర్తిగా నిలుస్తున్నారని కడియం మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై అవగాహన పెంపొందించడానికి వారి గౌరవం, హక్కులు, శ్రేయస్సు కోసం ప్రణాళికలు రూపొందించడానికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోసిగంటి సత్యవతి ప్రసాద్, ఎంఈఓ మణికుమార్, చిరుకూరి ప్రభాకర్, భవిత ఉపాధ్యాయులు నాగిరెడ్డి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



ప్రథమ రాష్ట్రపతికి ఘన నివాళులు

విశాలాంధ్ర - సీతానగరం: భారత దేశ ప్రథమ రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ 141వ జయంతి సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. బుధవారం సీతానగరం గ్రామంలోని డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి బాబూ రాజేంద్రప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ భారత ప్రథమ రాష్ట్రపతిగా బాబూ రాజేంద్రప్రసాద్ పాటించిన నైతిక విలువలు ప్రశంస నీయమని అన్నారు. పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి అల్లి వెంకటేష్ ప్రసంగిస్తూ రెండు సార్లు భారతరాష్ట్ర పతిగా దేశానికి అమూల్యమైన సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సుధామయి, దూథవ్, సుబ్బారావు, షేక్ దర్గా మదనా, వాణి, అలేఖ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గోదావరి
కోనసీమ జిల్లా

జర్నలిస్టు రెడ్డి బాబుకు నాయకుల పరామర్శ

విశాలాంధ్ర - అమలాపురం : హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉప్పలగుప్తం మండలం సీనియర్ పాత్రికేయులు రెడ్డి బాబు విష యం తెలుసుకున్న బహుజన సమాజ్ పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరు మోహన్ బాబు, సరిపల్లి సర్పంచ్ గెడ్డం సురేష్ బాబు ఆసుపత్రిని సందర్శించి సీనియర్ పాత్రికేయులు రెడ్డి బాబుని పరామర్శించి ఆయన తొందరగా కోలుకోవాలని, వేడుకుంటూ ఆయనకు ధైర్యం చెప్పారు. వీరు వెంట జల్లి రామదుర్గాప్రసాద్, సవరపు మీరాసాహెబ్ తదితరులు ఉన్నారు.

దీప్తి కళాశాల ఆద్వర్యంలో భోజనం ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర - మామిడి కుదురు : దీప్తి కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)లో భాగంగా పలు సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు దీప్తి విద్యా సంస్థల కరస్పాండెంట్ డివివి సత్యనారాయణ అన్నారు. బుధ వారం మామిడికుదురు మండల పరిధిలోని మొగలికుదురు గ్రామంలోని సత్య సాయి అనాథాశ్రమంలోనూ, రాజోలు వివేకానంద మానసిక వికలాంగుల కేంద్రంలోనూ స్టీల్ భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీ సర్లు వి నాగరాజు, పి సుబ్బారావు, వికాస కేంద్రం ఆర్గనైజర్ ఎం లక్ష్మీ, ఎన్ విజయ నిర్మల, సత్యసాయి సేవా కేంద్ర సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - ఐ పోలవరం : మురమళ్ల గ్రామంలో నిత్యకళ్యాణం పచ్చతోరణం విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వరస్వామి దేవస్థానంలో హుండీల ద్వారా రూ.09 లక్షలు పైన ఆదాయం సమకురినట్లు ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమిషనర్ మరియు కార్యానిర్వాహణాధికారి వి సత్యనారాయణ తెలిపారు. బుధవారం అంతర్వేది అసిస్టెంట్ కమిషనర్ యంకేటియన్‌వి ప్రసాద్, తనిఖీ అధికారి రామలింగేశ్వరరావు సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 45 రోజులకు గాను ప్రధాన ఆలయ హుండీ ద్వారా రూ.09 లక్షల 87 వేల 354, అలాగే అన్నదాన హుండీ ద్వారా రూ.08 వేల 849 వెరసి మొత్తం రూ.09 లక్షల 96 వేల 203 ఆదాయం సమకురినట్లు తెలిపారు. 5 విదేశీ రియాన్స్ వచ్చినట్లు తెలిపారు. హుండీ ఆదాయం సొమ్మును దేవస్థానం ఖాతాకు జమచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు, బ్రహ్మశ్రీ యనమండ్ర సత్యసీతారామశర్మ, బ్రహ్మశ్రీ పేటేటి శ్యామలకుమార్ హుండీలకు హారతి ఇచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్, సత్య సాయి సేవ కార్యకర్తలు, భక్తులు హుండీ లెక్కింపు సేవలో పాల్గొన్నారు.

మేడేపల్లిలో రైతుల వర్క్‌షాప్

విశాలాంధ్ర - వేలేరుపాడు : మేడేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద రైతుల వర్క్ షాప్ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి సమీరజ కూటమి నాయకులు మాట్లాడుతూ రైతులకు మేలు జరగాలని ఉద్దేశంతో కొత్త ఆలోచనలు పంచుకునేందుకు వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. రైతు పండించే ప్రతి పంట మన రాష్ట్రానికి ఎంతో అవసరమని ఈ రాష్ట్రానికి నిజమైన సంరక్షకులు రైతులే అన్నారు. చిరుధాన్యాలు సాగు మరింత పెరగాలన్నారు. రైతుల వ్యవసాయానికి కావలసిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందజేస్తుందని ప్రతి రైతు కూడా ఏపీ ఫార్మర్ లో రిజిస్ట్రేషన్ అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కొవ్వాల క్రాంతికుమార్, చాపర్ల శ్రీనివాసరావు, పాయం వినోద్, ప్రకృతి వ్యవసాయ అధికారి కిషోర్, కూటమి నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - గోకవరం : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రామాలయం వీధిలో ఉన్న భవిత సెంటర్‌లో జనసేన నాయకులు, గోకవరం జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు నక్కా రామరాజు, జనసేన నాయకులు రామ సేన సభ్యులు ఆధ్వర్యంలో దివ్యాంగుల పిల్లలతో కేక్ కట్ చేసి వారికి చక్కటి విందు భోజనాన్ని అందించారు. భవిత సెంటర్‌కు ఎంఈఓ గౌరమ్మ, ఎంఈఓ 2 చిమ్మరాజు దొర, విచ్చేసి వారితో కేక్ కట్ చేయించి దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. వారితో కొంతసేపు సరదాగా గడిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దివ్యాంగుల పిల్లలంటే సాక్షాత్తు దైవంతో సమానమని వారి మనసు నొప్పించకూడదని వారి తల్లిదండ్రులు వారిని జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ కన్వీనర్ పదిలం మురళి, జనసేన యూత్ ప్రెసిడెంట్ దోసపాటిచిన్న సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు,

విభిన్న ప్రతిభావంతులు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణించాలి

ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కాకినాడ : విభిన్న ప్రతి భావంతులు, హిజ్రా, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ జేఎన్టీ యూ అల్లూమ్ని ఆడిటోరియంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, ఏఎస్పీ మనీష్ పాటిల్ దేవరాజ్, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మీ, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వైడీ రామారావు, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ సంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై అంతర్జాతీయ విన్న ప్రతిభావంతులు దినోత్సవాన్ని పురస్కరిం చుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధా నోత్సవం చేశారు. విభిన్న ప్రతిభావంతులకు ఉత్తమ సేవలు అందిస్తున్న 26 మంది ప్రత్యేక పాఠశాల ఉపాధ్యాయులకు, 15 మంది వివిధ సంఘాల ప్రతినిధులకు, స్వచందసేవ సంస్థల ద్వారా నిర్వహిస్తున్న ప్రత్యేక పాఠశాలల ప్రతి నిధులు అతిథుల చేతులు మీదుగా ప్రశంస పత్రాలు అందజేసి సత్కరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో సాధా రణ మనుషుల్లా అన్ని రంగాల్లోనూ రాణిం చేం దుకు పుట్టుదలతో కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల వారికి సమ ప్రాధా న్యతను ఇస్తూ ముందుకు వెళుతుందన్నారు. 2028లో జరిగే పారా ఒలింపిక్స్ పోటీలకు కాకినాడ జిల్లా నుంచి విభిన్న ప్రతిభావంతులు ప్రాతినిధ్యం వహించేలా ప్రోత్సహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ట్రైనీ కలెక్టర్ మానీషా మాట్లాడుతూ..విభిన్న ప్రతిభవంత లందరికీ అంతర్జాతీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ 2025 అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని "సామాజిక పురోగతిని పెంపొం దించడం కోసం అంగవైకల్యంతో కూడిన సమా జాలను ప్రోత్సహించడం" అనే ఇతివృత్తంతో జరుపు కుంటున్నామన్నారు. ఆయా క్రీడా పోటీలు నిర్వహించి జిల్లా స్థాయి విజేతలను రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని ఆమె తెలిపారు. వినికిడి లోపం ఉన్న విద్యా ర్థుల కోసం రెండు వసతి గృహాల నిర్వహించ బడుతున్నాయని, ఇందులో 50 మంది బాలి కలు, 150 మంది బాలురు వసతి పొందుతు న్నారని ఆమె తెలిపారు. దృష్టి లోపం ఉన్న 50 మంది పురుషులు మరియు 50 మంది మహిళల కోసం జిల్లాలో ఒక ఆశ్రమం నిర్వ హించబడుతుందన్నారు. అదేవిధంగా విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ఉపకరణాలు కోసం దరఖాస్తు చేసుకున్న అతి తక్కువ సమ యంలోనే మంజూరు చేస్తారని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతి భావంతులకు అం దిస్తున్న ప్రతి సౌకర్యాన్ని సద్వి నియోగం చేసు కోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జేఎన్టీ యూ రెక్టార్ పి సుబ్బా రావు జిల్లా వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏవై శ్రీనివాసు, మహర్షి సాంబమూర్తి స్పెషల్ స్కూల్, ఉమా మనో వికాస కేంద్రం, సామర్ల కోట సిరి స్పెషల్ స్కూల్, పులిమేరు శాంతి వర్ధన స్పెషల్ పాఠ శాల ప్రతినిధులు ప్రభుత్వ బధిర ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, విభిన్న ప్రతిభా వంతులు సేవా సంఘం ప్రతి నిధులు ఎం పాపిరెడ్డి, బి కిరణ్, జి కొండ లరావు, నిమ్మ కాయల సురేష్, కే సత్యసుబ్ర హ్మణ్యం, అంధ ఉద్యోగుల జిల్లా ప్రెసిడెంట్ పి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - మామిడికుదురు : అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిదులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేయాలని పీ గన్న వరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎం పీపీ కుసుమ వనజ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్ళి బాధ్యత అధికారులపై ఉందన్నారు. నగ రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అభివృద్ధి చేయాలని నగరం సొసైటీ చైర్మన్ ఈలి శ్రీనివాస్ ఎమ్మెల్యేను కోరారు. గ్రామాల్లో చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం నాయకులను ఆహ్వానించడం లేదని జడ్పిటిసి అంజిబాబు ప్రశ్నించారు. మొగలి కుదురు ప్రధాన రహదారిపై అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను ఎప్పటి వరకు తొలగించడం అధి కారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని తద్వారా ఆ ప్రాంతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా యని ఎంపిటిసి వర్ధినేనీ రాము ధ్వజ మెత్తారు. ఓఎన్జిసి కార్యకలాపాలం వల్ల భూగర్భ జలాలు కలుషితం అయిందని ఎంపిటిసి రాము ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం కరవాక, పెదపట్నం గ్రామాల్లో పలువురికి అందలేదని ఆయా గ్రామాల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసు కొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవాని, డిప్యూటీ ఎంపిడిఓ ఏ శ్రీనివాస రావు, ఏవో వేంకటేశ్వరరావు, వివిధ గ్రామాల కార్యదర్శులు డి సురేష్, కే సురేష్ కుమార్, పి ప్రసాద్, జి వాసు, ఎస్ నాగమణి, పి సత్య నారాయణ, జి కిరణ్ ప్రకాశ్, ఆర్ యేసుబాబు పాల్గొన్నారు.

పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించొద్దు

విశాలాంధ్ర - కాకినాడ : కార్పొరేషన్‌కు ఆదాయం పేరుతో కాకినాడ జిల్లా కలెక్టర్ పార్కులను, ఉద్యానవనాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలనే నిర్ణయానికి వ్యతిరేకంగా బుధ వారం కాకినాడలో స్థానిక గాంధీనగర్ పార్కు వద్ద గాంధీ నగర్ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పరస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన ఆందోళనలు జరిగాయి. ప్రజల పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిం చోద్దని, పార్కు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటా యించాలని, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిం చకండి అని, ప్రజలకు ఆహ్లాదం కల్పించేం దుకు పార్కుల అభివృద్ధికి ప్రభుత్వమే ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. టెం డర్లు పిలిచే విధానాన్ని పూర్తిగా రద్దు చేయా లని, ప్రజల పార్కులను ప్రభుత్వంలోనే కొనసా గించాలని, ఆనంద్ భారతి గ్రౌండ్, మెక్లోరిన్ గ్రౌండ్ తదితర ప్రాంతాల గ్రౌండ్‌లను ప్రైవేట్ వ్యక్తులకు లీజుకి ఇచ్చి కార్పొరేషన్‌కి ఆదాయం సమకూర్చుకోవాలని, ప్రభుత్వం పార్కులు ప్రైవేట్ వ్యక్తులుగా అప్పగించాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టామని ఆయన అన్నారు.

అసోసియేషన్ సెక్రెటరీ ఆంజనేయులు మాట్లాడుతూ లక్షల కోట్ల రూపా యలతో టెండర్ పాడుకునే వ్యక్తి పార్కును తాను ఇష్టా సారాంశంగా మలుచుకుంటాడని, టెండర్ ఖర్చు చేసిన సొమ్మును తిరిగి ప్రజల వద్ద ముక్కు పిండి మరి వసూలు చేస్తారని, మొత్తం వచ్చేవరకు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తారని, ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్న నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్ వెనక్కి తీసుకోవాలని ఆయన అన్నారు. వైస్ ప్రెసిడెంట్ తోకల ప్రసాద్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ కోట్ల రూపా యల నిధులతో పబ్లిక్ పార్క్‌ను లలిత కళా ప్రాంగణం కులాయి చేరు పార్కులో ఫ్యాబ్రిన్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టారని, నిర్మాణానికి అయిన ఖర్చు ప్రభుత్వ నిధులు, స్థలం పార్కు స్థలం, ప్రస్తుతం దానిని ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్నారని, కోట్లల్లో ప్రైవేటు వ్యక్తులు ఆదాయం పొందుతున్నారని, కార్పొరే షన్ ఆదాయం ఎంత వస్తుందో తెలియజే యాలని, పక్కనే స్కేటింగ్ ప్రభుత్వ నిధులతో ప్రభుత్వ స్థలం నిర్మించడం జరిగిందని, కార్పొ రేషన్‌కు ఎంత వస్తుందో తెలియజేయాలని, బాల భవన్ వద్దనున్న పార్కు స్థలంలో టెన్నిస్ కోర్ట్ పెట్టారని, కార్పొరేషన్‌లో వస్తున్న ఆదాయంతో తెలియజేయాలని, పిఆర్ కాలేజీ రోడ్ ఇట్ ట్రీట్ ఫుడ్ గతంలో స్వప్నల్ దినకర్ పుండకర్ కమిషనర్ కార్పొరేషన్ నిధులతో ఆర్భాటాలు, సదుపాయాలు ఏర్పాటు చేశారని, ఎవరు లబ్ధి పొందుతున్నారు, కార్పొరేషన్‌కి ఆదాయం ఎంత వస్తుందో తెలియజేయాలని, కాకినాడలో ఉన్న కార్పొరేషన్ స్థలాల్లో కార్పొరేషన్‌కి సంవత్స రం వచ్చే ఆదాయం పై జిల్లా కలెక్టర్ శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన అన్నారు. ప్రజల పార్కులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిం చొద్దు ప్రభుత్వంలోనే కొనసాగించాలి, లేదంటే ప్రజల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతా మని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడుస్తున్న ఏ విధమైన అభివృద్ధి చెయ్యకపోగా ఉన్న పార్కులను ప్రైవేట్ వ్యక్తు లుగా అప్పగించడం దుర్మార్గ చర్య అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ, శాస్త్రి, కృష్ణ, నాయుడు, ప్రసన్న, సత్యనారాయణ, శర్మ, ప్రసన్న కుమార్, రాంబాబు, అప్పారావు, తదితర వాకర్స్, సెటిల్ టీం, యోగా టీం, ఎక్ససైజ్

దివ్యాంగుల దినోత్సవం

హరి మనోవికాస కేంద్రంలో

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం. అమలా పురం ఈదరపల్లిలో ఉన్న హరి మనోవికాస కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగాయి. దివ్యాంగుల పిల్లలతో కలిసి హరి మనోవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ రాజశేఖర్ కేక్ కట్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల వివక్ష అసమానతలు చూపించకూడదని ఈ వేడు కలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నాయని మన అందరితో సమానంగా వారిని గౌరవిం చాలని, మానసికంగా చాలా దృఢంగా పట్టు దలగా ఉంటా రని, దివ్యాంగులు కూడా పెద్ద చదు వులు చదివి మంచి ఉన్నత స్థాయిలో ఉన్నారని, దివ్యాంగుల పిల్లలకు మొదటి నుండే వాళ్లకి కావలసినవి అందిస్తే వాళ్లు కూడా అందరితో సమానంగా ఎదు గుతారని, అటువంటి వాతా వరణం మనం కల్పిం చాలని కోరారు. ప్రత్యేక విద్యను అందిస్తే వాళ్లు కూడా అందరితో సమా నంగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ డైరెక్టర్ ఎస్ రాజ్ కుమార్, సిబ్బంది పి ఆనంద్, పి లోకేష్, వి బాబి, వి విజయ్ ఆనంద్, కే ఆనంద్, బి రత్న కుమారి, ఆర్ శాంత్ కుమార్, తల్లి దండ్రులు, దాతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రేయ దివ్యాంగుల పాఠశాలలో

విశాలాంధ్ర - అమలాపురం : శ్రేయ దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల, అమలాపురంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరిగింది. ఈ సభకు శ్రేయ స్కూల్ వ్యవస్థాపకులు దా శ్రీమ న్నారాయణరావు అధ్యక్షత వహించి, మన భారత దేశంలో దివ్యాంగులకు ఇచ్చే ప్రత్యేక తలు గురించి విపులంగా వివరించారు. , తల్లిదండ్రులు తమ పిల్లల వైకల్యం గురించి ఆందోళన చెందక, పూర్తి అవగాహనతో పిల్లల ఎదుగుదలకు కృషి చేస్తూ వారి అభివృద్ధికి తోడ్పడి, వారి కాళ్లపై వారు నిలబడేలా చెయ్యాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె దశరథ రామయ్య, బి కామేశ్వరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచేలా చర్యలు

అమలాపురం ఎంపీ హరీష్

విశాలాంధ్ర - అమలాపురం : డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి 377 ద్వారా లోకసభలో కోరారు. జిల్లా యువత ఆకాం క్షలకు మద్దతుగా, నైపుణ్యాభివృద్ధి సౌకర్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువత డిజిటల్ సేవలు, అధునాతన తయారీ, హాస్పిటా లిటి, కొత్త సాంకేతి కతలు వంటి రంగాలలో, ప్రస్తుత పరి శ్రమలకు అవసర మైన కొత్త నైపుణ్యా లను నేర్చుకోవడా నికి ఆసక్తి చూపిస్తు న్నారన్నారు. అయితే జిల్లా స్థాయిలో అందుకు తగిన శిక్షణా కేం ద్రాలు లేకపోవడంతో, చాలా మంది విద్యార్థులు సుదూర ప్రాంతాలకు తరలి వెళ్లాల్సి వస్తుందన్నారు. సుదూర ప్రాంతాలు వెళ్లలేని యువత నైపుణ్యాభివృద్ధి అవ కాశాలను పూర్తిగా వదులు కోవలసి వస్తోందని ఆయన అన్నారు. ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, జిల్లా లో నైపు ణ్యాభివృద్ధి వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా యువతకు ఉద్యోగ, జీవనో పాధి అవకాశాలు పెరుగుతాయని ఎంపీ విశ్వా సం వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రతి యువకుడికి నైపు ణ్యాభివృద్ధి అందుబాటులో ఉండేలా చూడాలని, అటువంటి సంస్థలకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకో వాలని ఎంపీ హరీష్ బాలయోగి కోరారు.

మెగా పేరెంట్స్ మీటింగ్ మీ కోసమే

విశాలాంధ్ర - ఐ పోలవరం : ఈనెల 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న, మెగా పేరెంట్స్ సమావేశానికి విద్యార్థులు తల్లి దండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలని ఐపోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ వీధి సురేష్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యంగా విద్యార్థి చదువుతున్న పాఠ్యాంశాలపై సబ్జెక్టు టీచర్లతో ముఖాముఖి, పాఠశాల వాతావరణం, సైన్స్ ల్యాబ్ సందర్శన, విద్యార్థులకు మధ్యాహ్నం పెడుతున్న భోజనాలు పరిశీలన ఉంటాయనీ అన్నారు. తల్లిదండ్రులు తప్పకుండా ఈ మీటింగ్ హాజరు కావాలని పిలుపునిచ్చారు.

అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - కాట్రేనికోన : మండల పరిధిలోని కాట్రేనికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఒకటి, స్కూల్ అసిస్టెంట్ బయోలా జికల్ ఒకటి, కందికుప్ప ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఒకటి, ఎస్‌జిటి ఒక టీచర్ పోస్టులకు అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్‌గా ఈనెల 8వతేదీ నుండి మే 7,2026 వరకు ఐదు నెలలు పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని కాట్రేనికోన మండల విద్యాశాఖ అధికారులు ఎన్ కృష్ణమోహన్, ఎం వెంకటరమణలు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఎస్‌జిటికు నెలకు రూ.10,000లు, స్కూల్ అసిస్టెంట్‌లకు నెలకు రూ.12,500లు గౌరవవేతనంగా చెల్లిస్తార న్నారు. అర్హులైన అభ్యర్థులు నిర్దీత నమూనాలో దరఖాస్తును పూరించి ఈనెల 3నుంచి 05వతేదీ లోపు మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయం, కాట్రేని కోనలో సమర్పించాలని వారు కోరారు. ఈ నియామక ప్రక్రియలో స్థానిక గ్రామం లేదా మండలానికి చెందిన అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - భీమవరం : వికలాంగులు విభిన్న ప్రతిభావంతులని కృష్ణ బలిజ, పూసల వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. భీమవరం శ్రీనివాస థియేటర్ సెంటర్లో బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వికలాంగులకు దుప్పట్లు పండ్లు పంపిణి చేశారు. త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చిన మహానుభావుల్లో ఎంతోమంది వికలాంగులు ఉన్నారని, ఆ లోపం వారికి అడ్డంకి కాలేదన్నారు. కొన్నిసార్లు శరీర లోపాలను చూసి మనుషులను తక్కువగా అంచనా వేస్తారని, అంగవైకల్యం శరీరంలో ఉండాలి గాని, మనసులో కాదన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. టిడిపి అధ్యక్షులు మద్దుల రాము, శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కంతేటి వెంకటరాజులు మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు పింఛన్లు, విద్యా సదుపాయాలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, వైద్య పరికరాలు, రాయితీలు వంటి పథకాలను ఎంతో కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎద్దు ఏసుపాదం, మైలబత్తుల ఐజాక్ బాబు, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు గొలగాని రమేష్, అరసవల్లి సుబ్రహ్మణ్యం, కొండ్రు శ్రీనివాస్, యలమంచిలి శ్రీనివాస్, మల్లువలస రాము తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చిర్ల జగ్గిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం ఆత్రేయపురం గ్రామంలో ఇటీవల పమ్మి రాము ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయాయి. బుధవారం వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి బాధితులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయం చేస్తూ రూ.10,000ల నగదు అందజేశారు. చిర్ల జగ్గిరెడ్డి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పుతూ, చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తరఫున ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

డీఆర్‌ఓ వెంకట్రావుకు వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా ఆసుపత్రులు, సమన్వయ అధికారి డాక్టర్ కె మహే శ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావుని కలిసి వినతి పత్రం ఇచ్చిన ఏపి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి స్వామి బాబు, జిల్లా అధ్యక్ష,కార్యదర్శి ఎ పద్మావతి, కార్యదర్శి ఎస్ఎం వల్లి, ట్రెజరర్ టి రాణి. ఈ సందర్భంగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి స్వామి బాబు మాట్లాడుతూ నవంబరు 27తేదీన ఏరియా హాస్పిటల్, తుని, కాకినాడ జిలాలో సర్జరీ కేసులో జరిగిన ఘటనపై పి పద్మావతి, స్టాఫ్ నర్స్ విధులలో నిర్లక్ష్యం వహించిందని సర్వీసు నుంచి తొలగించారని, ఆపరేషన్ థియేటర్‌లో స్టాఫ్ నర్స్ సహాయకురాలిగా మాత్రమే ఉంటుంది. డాక్టర్ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తుంది. స్టాఫ్ నర్స్ సొంత నిర్ణయం ఏమి ఉండదు. ఆమె 13 సం.ల సర్వీస్‌లో ఎటువంటి రిమార్క్ లేదు. కనుక స్టాఫ్ నర్స్ అభ్యర్ధన మన్నించి సమగ్ర విచారణ జరిపి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను, మానసిక వేదనను పరిగణలో తీసుకొని, చిరు ఉద్యోగి అయిన పి పద్మావతి స్టాఫ్ నర్స్ ఏరియా హాస్పిటల్ తుని వారిని తిరిగి సర్వీస్‌లోకి తీసుకొని పునర్ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అందులకు సానుకూలంగా స్పందించిన జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ కే మహేశ్వర రావు, జిల్లా రెవెన్యూ అధికారి జే వెంకట్రావు పై అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఏలేశ్వరం, జగ్గంపేట, తుని, పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం, పెదపూడి, ప్రత్తిపాడు, రౌతులపూడి, తాళ్లరేవు ఆసుపత్రుల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఈసీ నంబర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

"వికాస" ఆధ్వర్యంలో 11నుంచి డిడియుజికెవై సెంటర్

విశాలాంధ్ర - కాకినాడ : "వికాస" ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ (గురువారం) నుండి డిడియుజికెవై సెంటర్ వాకలపూడి, కాకినాడ నందు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులు ప్రారంభమవుతున్నాయి. ఈ శిక్షణకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా ఉత్తీర్ణులైన 18 నుండి 30 సం.లలోపు పురుష అభ్యర్థులు అర్హులు. టు వీలర్ టెక్నీషియన్, వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్ కోర్సులకు 3 నెలలు శిక్షణ ఇచ్చి అనంతరం ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగం కల్పిస్తున్నారు. శిక్షణ అనంతరం సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణా సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫారమ్, స్టడీమెటీరియల్ అందించబడుతుంది. పై కోర్సులతో పాటు అదనంగా బేసిక్ కంప్యూటర్ కోర్సు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ పై శిక్షణ ఇస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ (బుధవారం)లోపు నెంబర్లను 8328483297, 8978475164 సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను.

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర - కరప : కరప మండల గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు పరిశీ లించినట్టు మండల జనసేన అధ్యక్షులు బండారి మురళి పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ ముద్రగడ రమేష్, ఆత్మ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ ఏవో సత్య ఆధ్వర్యంలో కొరుపల్లె, కరప, జెడ్ భావారం, తదితర గ్రామాలలో ధాన్యం రాశులను పరిశీలించి రైతులకు భరోసా కల్పించమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరప గ్రామ కమిటీ అధ్యక్షులు పేకెట్ దుర్గాప్రసాద్, పెనుగుదురు సొసైటీ డైరెక్టర్ సింగంపల్లి నాగేశ్వరరావు, నడకుదురు గ్రామ ప్రెసిడెంట్ బిరుదు భాస్కర్, ఏఈఓ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రోగ్రెస్ తెలుసుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్

విశాలాంధ్ర - కరప : విద్యార్థుల ప్రోగ్రెస్ తెలుసుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని వివి రమణమూర్తి పేర్కొన్నారు. కరప మండలం గురజానపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఉపాధ్యాయులు వివి రమణ మూర్తి ఏఐ టూల్స్‌ని ఉపయోగించి విద్యార్థుల విద్యా ప్రగతిని తెలుసుకునేందుకు ఏఐ ట్రాకింగ్ ఉపయోగించడం జరిగింది. ఐదవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ తెలిపారు. విద్యార్థులు ప్రకటన తెలుసుకునేందుకు వారి పేరు, తల్లిదండ్రుల పేర్లు నమోదు చేసినట్లయితే వారి యొక్క ప్రతిభను, ప్రోగ్రెస్‌ను అంచనా వేసి వెనకబడిన సబ్జెక్టులలో వ్యక్తిగత శ్రద్దను తీసుకుని విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచవచ్చని సాయి మోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నూకరాజు, సర్పంచ్ శ్రీనివాసరావు, స్టాఫ్ సెక్రటరీ ఇవ్వల ప్రసాదరావు, తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో సినీ తారల సందడి

విశాలాంధ్ర - అమలాపురం టౌన్ : శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో సినీ తారల సందడి. శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో తిల నూతన చిత్రం లోని సన్నివేశాలు విద్యార్థులుకు, ఉపాధ్యాయులకు మధ్య జరిగే సన్నివేశాలకు రెండురోజులుగా చిత్రీకరిస్తున్నారు. నటుడు ఎంజై కుమార్, నటి లక్ష్మి, ఉపాధ్యాయురాలుగా ఎన్ రత్నవాని, కరాటం ప్రవీణ్, త్రిమూర్తులు, ఆయా పాత్రలో నటించారు. పలు విద్యార్థినీ, విద్యార్థులు పలు సన్నివేశాలలో నటించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ నరసింహారావు, ప్రిన్సిపాల్ కే మనోహర్, ఏ లంగీ వరప్రసాద్, చోడే జాన్ పాల్, శ్రీనివాస్, వెంకట్, సంతోష్, భవాని, దివ్యా, డైరెక్టర్ రాజశేఖర్, జై కుమార్, చిత్ర బృందం పాల్గొన్నారు.

లక్ష తమలపాకుల పూజ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో వెంచేసి ఉన్న ఆంజనేయస్వామికి ప్రధానార్చకుడు రఘు ఆధ్వర్యంలో దాతల సహకారంతో లక్ష తులసి పూజ ఘనంగా నిర్వహించారు. ముందుగా పంచామృతాలతో హనుమంతునికి అభిషేకం నిర్వహించి అనంతరం శ్రీరామ నామంతో మహిళలు తమలపాకుపై శ్రీరామ అని రాసిన తమల పాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సహస్ర జ్యోతులతో పెట్టిన హనుమంతుని ఆకారం ఆకట్టుకుంది. కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

భవన నిర్మాణ కార్మికుల పథకాల అమలు, ప్రమాదాలపై

అవగాహన సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కాకినాడ : భవన నిర్మాణ కార్మికులకు పథకాల అమలు ప్రమాదాలపై డిసెంబర్ 12వ తేదీన కాకినాడలో స్థానిక సాంబమూర్తి నగర్ రెవెన్యూ కాలనీ రోడ్ దుర్గమ్మ గుడి పక్కన పిఆర్ భవన్‌లో కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పిఆర్ భవన్లో భవన నిర్మాణ కార్మికులకు పథకాల అమలు, ప్రమాదాలపై అవగాహన సదస్సు జరుగుతుంది. బుధవారం పిఆర్ భవన్‌లో కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాటిపాక మధు, ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఈ సదస్సు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా సంక్షేమ బోర్డును పున ప్రారంభించి సంక్షేమ బోర్డు ద్వారా పథకాలను తక్షణమే అమలు చేసి భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. పని ప్రదేశాల్లో ప్రమాదాల జరుగుతుంటే కార్మిక సంఘాల్లో తరుపున ఆందోళన చేస్తేనే తప్ప బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు నిరాశ మిగిల్చిందని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడుస్తున్న నేటికీ సంక్షేమ బోర్డు అమలు చేయకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. తోకల ప్రసాద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పథకాలు అమలు ప్రమా దాలపై డిసెంబర్ 12 వతేదీన తేదీన అవగాహన సదస్సు జరగనున్నదని, ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ ఓ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ హాజరవుతారని, ఈ సదస్సుకు తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రీషన్లు, కార్పెంటర్లో, టైల్స్ ,మార్బుల్, పెయింటర్లు, వెల్డర్స్, పిఓపి సీలింగ్ వర్కర్స్ తదితర రంగాల కార్మికులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంజనీర్స్, బిల్డర్స్, ప్రముఖ వ్యాపారవేత్తలు కన్స్ట్రక్షన్ రంగంలో భవన నిర్మాణ కార్మికులకు టాటా ఏఐజి గ్రూప్ ఆఫ్ ఇన్సూరెన్స్ చేస్తే భవన నిర్మాణ కార్మి కులకు భరోసా కల్పించేందుకు అందరూ ఇన్సూరెన్స్ చేయించాలని, తెలంగాణ రాష్ట్రం వల్లే ఆంధ్ర రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల ప్రమాదాలకు పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని, పథకాల అమలకే ఐక్యంగా పోరా డదాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో కామిరెడ్డి బోడ కొండ, టి అన్నవరం, రామకృష్ణ, నక్క శ్రీని వాస్, అర్జున్ రావు, భాను, శాఖ రామకృష్ణ, శ్రీనివాస్, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఆర్డీఓ శ్రీరమణి

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న రైతు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం ఆర్డీఓ కె శ్రీరమణి అన్నారు. పెద్దాపురం మండలం కొండపల్లి రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం వర్క్‌షాప్‌ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లైవ్ రిలే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కె శ్రీరమణి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖ ఏడిఏ టి రామస్వామి మాట్లాడుతూ పశువులకు సంబంధించి సీజనల్ వ్యాధులు రాకుండా అన్నిటికలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. వాటిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారి కె సంజయ్ కుమార్ మాట్లాడుతూ మేలైన రకాలు అపరాల పంటలు వేయాలని, రైతులు పంట మార్పిడి చేపట్టాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు పండించాలన్నారు. వ్యవసాయాంత్రికరణ సంబంధించి కావలసిన రిక్వైర్మెంట్ తీసుకున్నారు. ఉద్యాన అధికారని కే సత్య శైలజ మాట్లాడుతూ బోరు ఉన్న ప్రతి రైతు పామాయిల్ పంట వేసి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు పొందాలని కోరారు. మైక్రో ఇరిగేషన్ వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మండల తహసిల్దార్ ఎద్ర వెంకట లక్ష్మి, వెటర్నరీ డాక్టర్ రాకేష్, నాయకులు దువ్వ దొరబాబు, పాపారావు శ్రీకాకుళపు రాజబాబు, ఎంపీటీసీ కూటమి నాయకులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

కేంద్రం పరిశీలనలో బోధనా ప్రయోగశాలల ఏర్పాటు

ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రం లిఖితపూర్వక సమాధానం

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్ర ప్రభుత్వం నేషనల్ క్వాంటం మిషన్(చీంవీ) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ విద్యా కేంద్రాల్లో 134 బోధనా ప్రయోగశాలలు ఏర్పాటు పరి శీలనలో ఉన్నట్టు కేంద్ర సైన్స్, టెక్నాలజీ శాఖా మాత్యులు డా జితేంద్ర సింగ్ వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా గురువారం నేషనల్ క్వాంటం మిషన్ పై కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో టెక్నాలజీ రంగంలో ఉపాధి అవకాశాలు పెంపొం దించేందుకు నేషనల్ క్వాంటం మిషన్‌కి 8 ఏళ్ల వ్యవధికి రూ.6003. 65 కోట్లు నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ మిషన్ ద్వారా ఏపీలో తిరుపతి ఐఐటీకి ఇప్పటికే రూ.25.28 కోట్లు మంజూరు చేసామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో 134 బోధనా ప్రయోగశాలల ఏర్పాటు కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించగా, కేంద్రం పరిశీలిస్తున్నట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

సెలయేరు కథల పోటీ విజేత అభిరామ్

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన జిల్లా పరిషత్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి మల్లాడి అభిరామ్ సోమరిపోతు కథ వ్రాసి విజేతగా నిలిచాడు. నేదునూరులో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన సెలయేరు 6వ ఆరవ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి డా షేక్ సలీంభాషా చేతులమీదుగా నగదు బహుమతిని, ప్రశంసాపత్రం, షీల్డ్‌ను అభిరామ్ అందుకున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకని వెలుగు తీసే ప్రయత్నంలో కీర్తిశేషులు మామిడిశెట్టి సత్యనారాయణమూర్తి అండ్ వెంకటలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్, బందారులంక వారి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యాయులు, కవి, రచయిత భామాశ్రీ నిర్వహించిన సెలఏరు ఈ పత్రిక 2025 కథల పోటీల్లో అభిరామ్ విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్ అంబ ఉపాధ్యాయ బృందం మల్లాడి అభిరామ్‌ను అభినందించారు.

భవిత కేంద్రంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు భవిత కేంద్రంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భవిత కేంద్రంలో 22 మంది దివ్యాంగ చిన్నారులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల రామస్వామి(బాబు), ఓదూరి కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులకు సేవా మార్గంలో బోధన జరపాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, సాధారణ విద్యార్థులతో కలిసే విధంగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అలాగే ఓదూరి కిషోర్ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులు ఆరోగ్యంగానూ, మానసిక దృఢత్వాన్ని పెంపొందించేలా బోధన, శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యా యులకు, తల్లి తండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచంద సంస్థ కాకినాడ అధ్యక్షులు మొండి రవికుమార్ సమకూర్చిన సుమారు 50,000 విలువ గల స్పీచ్ థెరపీ మిషన్, మస్క్యులర్ ఫిజియోథెరపీ మెషిన్ యూనిట్స్‌లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా భవిత కేంద్రా నికి అందించారు. రవి కుమార్ మాట్లాడుతూ సేవల్లో గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ తనకు ఆదర్శమని ఆయన స్ఫూర్తితోనే ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేయూత సంస్థ ద్వారా చేస్తున్నామని, విద్యార్థు లకు ఈ పరికరాలు చాలా అవసరమని వీటినే వినియోగించి దివ్యాంగ చిన్నారులకు రెగ్యుల ర్‌గా స్పీచ్ థెరపీ, మస్క్యులర్ థెరపీ ఇచ్చి వారిని సాధారణ విద్యార్థుల స్థాయికి తీసుకు రావాలని ఇంక్లుసివ్ ఉపాధ్యాయులను, ఫిజియోథెరపీ డాక్టర్‌కు సూచించారు. బాలి కలు పాఠశాలకు చెందిన కొత్త వేంకటేశ్వ రరావు దంపతులు భవిత కేంద్రానికి 02 సీలింగ్ ఫ్యాన్లు, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, కిషోర్ చేతుల మీదుగా భవిత కేంద్రానికి అందించారు. అనంతరం కేకు కట్ చేసి చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆట పాటలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతి ప్రదానం చేసారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారులు వెన్నా శ్రీనివాస్‌రావు, శివ ప్రసాద్, స్థానిక నేతలు ఓదూరి నాగేశ్వరరావు, పట్టాభి, బస్వా చిట్టిబాబు, బలిరెడ్డి గంగ బాబు, మామిడాల సూరిబాబు, మలిరెడ్డి నారాయణ రావు, కుర్రా నారాయణరావు, పాఠశాల చైర్మన్ కృష్ణవేణి, గొల్లప్రోలు చేయూత సంస్థ సభ్యులు, సమగ్ర శిక్ష ఇంక్లుసివ్ కో ఆర్డినేటర్ గిరి ప్రసాద్, పాఠశాల హెచ్ఎం రహీమన్ బీ, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

నేరుగా పొలాల వద్దే ధాన్యం కొనుగోలు

- రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి
- పిసిసి సభ్యుడు ధర్నాల కోట శ్రీను

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా పొలాల వద్దకు వెళ్లి కొనుగోలు చేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేత, డిసిసి ఉపాధ్యక్షుడు, పిసిసి మెంబర్ ధర్నాలకోట శ్రీను అన్నారు. బుధవారం ప్రత్తిపాడు మండలంలోని పలు వ్యవసాయ క్షేత్రాల్లో రైతులు నూర్చిన ధాన్యం కుప్పలను పరిశీలించడంతో పాటు తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు రైతులకు కలిగిన నష్టాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులు అనివార్య కారణాల వల్ల రైతు సేవ కేంద్రం వద్ద నమోదు కాని రైతుల పండించిన పంట కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొప్పన కోటేశ్వరావు, కందిమల్ల శామ్యూల్, కాకర రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయ స్వామికి వైసీపీ నేత మురళి రాజు ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో జువ్వల వారి రామాలయం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శనం చేసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలికులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి రాజు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధైర్యానికి ప్రత్యేకంగా ఉండే ఆంజనేయుని అభయం ప్రజలందరిపై ఉండాలని ఆయన కోరారు. అనంతరం స్వామి వారి అన్న సమారాధనకు తమ ట్రస్ట్ నుండి రూ.15 వేలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో నానిపల్లి చంటి, జువ్వల దొరబాబు, జువ్వల సత్యనారాయణ, బొల్లు నాగేశ్వరరావు, ముచ్చర్ల దాసు, పోకనాటి వెంకటేశ్వరరావు, దొడ్డిపట్ల కృష్ణ, జువ్వల శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి
కాకినాడ జిల్లా

డిఎల్డీఓ కార్యాలయానికి నేడు పవన్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - పెద్దాపురం : రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, పంచాయతీరాజ్ శాఖామంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో పెద్దాపురం డివిజనల్ డవలప్మెంట్ ఆఫీస్ (డిఎల్డీఓ) కార్యాల యాన్ని ఈ నెల 4వ తేదీన ప్రారంభించనున్నట్లు డిఎల్డీఓ శ్యామల తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పాత ఎంపీడీఓ కార్యాలయంలో సుమారు 25 లక్షల రూపాయలతో నిర్మించిన రీమోడలింగ్ భవనాన్ని ఆయన విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, డీసీసీబీ చైర్మన్ తుమ్మలబాబు, జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్, పలువురు ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొంటారని డిఎల్డీఓ శ్యామల తెలిపారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో శాంతివర్ధన విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రపంచ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వ హించిన క్రీడా పోటీల్లో మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభా వంతుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపర్చినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీల్లో శాంతివర్ధన విద్యార్థులు పాఠశాల నుంచి 69 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీరిలో 69 మంది విద్యార్థులు నూరు శాతం ఆయా విభాగాల్లో ప్రతిభ కనపర్చారన్నారు. ఈ క్రీడా పోటీల్లో ప్రథమ స్థానంలో 39 మంది, ద్వితీయ స్థానంలో 30 మంది వెరసీ 69 మంది విద్యార్థులు ప్రతిభ కనపర్చినట్లు వీరబాబు తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన దీవిన్న ప్రతిభావంతుల వేడుకల్లో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు, ఏవై శ్రీనివాస్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఏఎస్పీ పి దేవరాజ్ మనీష్, జేసీ మనీషా, రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు, చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నట్లు ఆయన తెలిపారు.

'దిష్టి' పదాన్ని లైట్ తీసుకోండి

విశాలాంధ్ర - కాకినాడ : ఇటీవల జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోనసీమ ప్రాంతంలో రాజోలు యందు పర్యటించిన సందర్భంగా కోనసీమ పచ్చదనాన్ని ఉటంకిస్తూ రాష్ట్రవిభజనను గుర్తు చేసి దిష్టి అనే పదాన్ని ఉపయోగించిన విషయం అందరికి విదితేమే. ఈ పదాన్ని వినియోగించడం ద్వారా తమని కించపరిచారని కొంతమంది తెలంగాణ ప్రజా ప్రతినిధులు మాట్లాడటం పట్ల కోనసీమ జేఏసి కన్వీనర్ బండారు రామమోహన్‌రావు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వాళ్ళ ప్రకటనలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ యొందలి ప్రజాసమస్యల పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించాలని హితవు పలికారు. ఆంధ్రా, కేరళగా ప్రసిద్ధిగాంచిన కోనసీమ ప్రాంతంలో పర్యటించే ఇతరుప్రాంతాలు వారు తమ ప్రాంతాన్ని, ఈ ప్రాంత సౌందర్యంతో పోల్చి మాట్లాడటం సహజమని పేర్కొన్నారు. దీనిని భూతద్దంలో చూడవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ గ్రీన్ బెల్ట్ స్థలం కార్పొరేషన్ స్వాధీనం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఎస్‌వివి సత్యనారాయణ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ డిసిపి కృష్ణారావు ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది రామ్మో మోహన్‌రావు మరియు ఇతర సిబ్బందితో కలిసి కాకినాడ తొమ్మిదో వార్డులో పల్లంరాజు నగర్‌లో ర్రా చీశీ 134/90, ఖా చీశీ.130/2ఓజూ కబ్జాకి గురైన1000 గజాల ప్రభుత్వ గ్రీన్ బెల్ట్ స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలని టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 4 కోట్లు ఉంటుంది అని అంచనా. ఈ ఎంకరోజ్మెంట్‌లో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

పెదపూడిలో రైతన్న మీకోసం

విశాలాంధ్ర - పెదపూడి : రైతుల సంక్షేమానికి రైతన్న మీకోసం కార్యక్రమం దోహదపడుతుందని కాకినాడ జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎన్ విజయకుమార్ అన్నారు. వెదపూడి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమంపై వర్క్‌షాప్ నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో నిర్వహించిన చంద్రబాబు వర్క్‌షాప్ను అధికారులు టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ రైతన్న మీకోసం వారోత్సవాల్లో ఏఈ, ఇతర సిబ్బంది సేకరించిన సమాచారాన్ని ఏకీకృతం చేసి, 2025 రబీ, 2026-2027 ఖరీఫ్, రబీ కోసం గ్రామాల వారిగా కార్యచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి 5 సూత్రాలను వివరించారు. ఎరువులు వాడకం తగ్గించి, సహజ, సేంద్రీయ వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జిల్లా జేడీ కె కృష్ణమూర్తి, కాకినాడ వ్యవసాయ సంచాలకులు దుర్గాలక్ష్మి, అనపర్తి ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, ఏవీసీఎస్ చైర్మన్ పుట్టా గంగాధర్ చౌదరి, మండల వ్యవసాయ అధికారి ఎన్ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడలకు జంగారెడ్డిగూడెం విద్యార్థులు

విశాలాంధ్ర -జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం బాలుర హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న వాడవలస దివ్యశ్రీ జాతీయస్థాయి జూనియర్ రగ్బీ పోటీలకు ఎంపికైంది. తొమ్మిదో తరగతి చదువుతున్న కంచర్ల రామచైతన్య జూనియర్స్‌లో వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు..

ఇటీవల గన్నవరం, కొవ్వూరులో జరిగిన నేషనల్ క్వాలిఫైయింగ్ పోటీలలో వీరు మంచి ప్రతిభను ప్రదర్శించి సెలెక్టర్ల దృష్టిలో పడి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరికి జరిగిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులు పట్నాల సోమశేఖర్ మాట్లాడుతూ దివ్య తండ్రి ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తు జీవనం సాగిస్తున్నారని, అలాగే కంచర్ల రామ్ చైతన్య తండ్రి చిన్న వీధి వ్యాపారస్తుడని ,వీరు పేదరికంలో పుట్టిన తమ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ల

ప్రోత్సాహంతో ధన సహాయం తో వివిధ స్థాయిలలో పోటీపడి ఈరోజు జాతీయస్థాయికి ఎదిగారని వారిని అభినందించారు. పీడీలు భూదేవి కామేశ్వరి లు కృషి ఈ విజయానికి కారణమని తెలియజేశారు. పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, ఈ పిల్లలు జాతీయస్థాయి జట్టుకు ఎంపికై పాఠశాల పేరు ప్రతిష్టలను జాతీయస్థాయికి తీసుకువెళ్లారని హర్షం వ్యక్తం చేశారు. స్టాఫ్ సెక్రటరీ ఎంఏ నబీ మాట్లాడుతూ ఈ విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉందని ,వీరు క్రీడల్లో జాతీయ క్రీడల్లో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పీడీల సేవలను కొనియాడారు.

ఫిజికల్ డైరెక్టర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తమతో పాటుగా సబ్జెక్టు టీచర్స్ కూడా ఈ విద్యార్థులను వెన్ను తట్టి ప్రోత్సహించారని , అత్యంత సామాన్య కుటుంబం నుండి వచ్చిన వీరు జాతీయ స్థాయికి ఈ పాఠశాల ద్వారా ఎదిగారని, అది తమకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. జూనియర్ రగ్బీ పోటీలకు జాతీయ స్థాయిలో ఎంపికైన దివ్యశ్రీ మాట్లాడుతూ, తనకు ఈ క్రీడా కొత్త అని, కనీసం టీవీలో కూడా చూడలేదని భూదేవి, కామేశ్వరి మేడం లు తన వెన్నంటి నిలబడి మెలకువలు నేర్పించి మండల స్థాయి నుంచి జాతీయస్థాయికి తనను తీసుకువెళ్లారని వారి కృషి వల్ల తాను ఇంత ఎత్తుకు ఎదిగానని వారు ఆశించినట్లుగా జాతీయస్థాయిలో రాణించడానికి కృషి చేస్తానని అన్నారు. వాలీబాల్ క్రీడాకారుడు రాం చైతన్య మాట్లాడుతూ పాఠశాల గ్రౌండ్లో నా ఆట తీరును పీడీలు ఎల్లప్పుడూ పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు తగిన మెలకువలు నేర్పించేవారని తన ప్రాక్టీస్ కోసం వారు ఎంతో సమయాన్ని వెచ్చించే వారిని వారి కృషి వల్లే నేను ఈరోజు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావటం గర్వకారణంగా ఉందని అన్నారు. అలాగే ఇతర ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే తాము ఈ స్థాయికి చేరుకోగలిగామని అన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరులో ఆర్టీసీ నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ లో జరిగిన 82 లక్షల రూపాయల అవినీతితో సంబంధం లేని ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఆర్టీసి కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 10వ రోజుకు చేరాయి.

పదవరోజు దీక్ష లో కే ఎం ఆర్ కె ఎస్ కుమార్, ఎం వై దాసు, బి ఆర్ ప్రసాద్, ఎస్ కే సుభాని, ఎస్కే బస్రీ, పి.నాగమణి, వై. జె. కుమార్, జే భాస్కర్, ఏ గాయత్రి కూర్చున్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు వైయస్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు మరియు కార్మికులు చేస్తున్న ఆందోళనకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నుండి సంపూర్ణ మద్దతు లభిస్తుందని అన్నారు. ఏఐటీయూసీ, సిఐటియు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ, ఉద్యోగ సంఘాల అమరావతి జేఏసీ ఇప్పటికే మద్దతు ప్రకటించి, రోజూ శిబిరాన్ని సందర్శిస్తున్నారని ఆయన తెలిపారు. పది రోజులుగా నిరాహార దీక్షలు అంతకుముందు రెండు రోజులు ఆర్టీసీ గ్యారేజీ వద్ద ధర్నాలు చేసినప్పటికీ ఆర్టీసీ యాజమాన్యం స్పందించకపోవడం విచారించదగ్గ విషయమని వైఎస్ పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం అక్రమ సస్పెన్షన్లను రద్దు చేయాలని, పెట్రోల్ బంక్ లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు.

ప్రభుత్వం భూమి ఆక్రమణలపై తహసీల్దార్ విచారణ

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణల ఆరోపణలు నేపథ్యంలో జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి యంవి రమణ ఆదేశాలు మేరకు బుధవారం జంగారెడ్డిగూడెం తహసిల్దార్ స్లీవ జోజి విచారణ జరిపారు. గ్రామంలో రాళ్ళగుట్ట ప్రాంతంలో సుమారు 8 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని

కొందరు పొగాకు బ్యారెన్ లు కడుతున్నట్లు ఫిర్యాదులు పరంపర కొనసాగుతున్న ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు. దాదాపు బ్యారెన్ నిర్మాణాలు పూర్తి అయ్యే స్థాయికి వచ్చిన కూడా గ్రామ పంచాయతీ అధికారులలో ఎటువంటి స్పందనలేదని గ్రామంలోని పలువురు ఆరోపిస్తున్నారు. ఎక్కడైనా గుడిసెలు వేసుకుంటే క్షణాల్లో వాలిపోయే అధికారులు ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసి పొగాకు బ్యారెన్ లు కడుతుంటే ఏమి చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.ఇదే భూమిని పాఠశాల నిర్మాణానికి అనుమతి కోరితే ఆ దరఖాస్తును పక్కన పడవేసిన అధికారులు అదే భూమి ఆక్రమణల నేపథ్యంలో భారీ మొత్తంలో నగదు చేతులు మారినట్లు గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. నగదు చేతులు మారడంతోనే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి.

కైకరం నాగమ్మ తల్లికి ఘనమైన సారె

విశాలాంధ్ర -ఉంగుటూరు : ఉంగుటూరు మండలం కైకరం లో 91వ షష్ఠి మహోత్సవాలు సందర్భంగా నవంబర్ నెల 26 నుండి ఈ నెల రెండు వరకు ఏడు రోజులు నిర్వహించుకున్న కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి. శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం నాగమ్మ

తల్లి ఊరేగింపు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటా వలెనే నాగమ్మ తల్లి చిత్ర పటానికి అద్దేపల్లి శేసయ్య ఇంటి వద్ద పుట్టింటి సారెగా పసుపు, కుంకుమ, చీర సారె గా సమర్పించారు. పిమ్మట నాగమ్మ తల్లి అత్తింటి వారిగా శానం నరసింహారావు (బాబ్జి) ఇంటివద్ద పసుపు కుంకుమ, చీర సారెగా సమర్పించారు. తదుపరి అమ్మవారు ఊరేగింపు పురవీధుల్లో ఘనంగా జరిగింది.

దాసాంజనేయుని శ్రీహనుమద్వ్రత సప్తరాత్ర మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : భీమవరం మారుతీ టాకీస్ సెంటర్ లోని శ్రీదాసాంజనేయ స్వామివారి 45వ శ్రీహనుమద్వ్రత సప్తరాత్ర మహోత్సవాలు సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారి గ్రామోత్సవాన్ని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి పూజ కార్యక్రమాలతో ప్రారంభించి మాట్లాడారు.

పూజలు, వ్రతాలు హిందూ సంప్రదాయంలో ఒక భాగమని, మృగశిరా నక్షత్రం హనుమంతునికి ఇష్టమైనదని, మార్గశిర మాసంలో హనుమంతుని ఆరాధనకు విశిష్టమైనదని, హనుమంతుని యథాశక్తి పూజిస్తే భక్త సులభుడైన హనుమంతుని అనుగ్రహం సులభంగా పొందవచ్చునన్నారు. ఆధ్యాత్మిక భావన దైవారాధన ప్రతిఒక్కరూ ఆచరించాలని, 45వ శ్రీహనుమద్వ్రత సప్తరాత్ర మహోత్సవాలను సంప్రదాయ బద్ధంగా 7 రోజులపాటు నిర్వహించడం అభినందనీయమన్నారు. 7 రోజులపాటు స్వామివారికి 1,116 కొబ్బరికాయలతో ఏకాదశ రుద్రాభిషేకాలు, 1500 అరటిపళ్ళు, లక్ష తమలపాకులు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేస్తామని, 9వ తేదీన ఉదయం 11 గంటలకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దేవస్థానం తెలిపింది. భక్తులందరూ పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

సామాజిక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర-పెనుగొండ: సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలు ఉత్తమంగా ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పెనుగొండ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అందిస్తున్న వైద్య సేవలపై అరాతీశారు. డెలివరీస్ ఎన్ని జరుగుతున్నాయి, సర్జరీలు చేస్తున్నారా, ఎక్సరేలు తీస్తున్నారా, యాంటీబయటిక్ మందులు ఉన్నాయా, స్పెషలిస్ట్ వైద్యులు ఎంతమంది ఉన్నారు, సమయపాలన పాటిస్తున్నారా, పరీక్షలు అన్ని చేస్తున్నారా, డెలివరీలో ఎన్ని చేశారు, వైద్య పరీక్షలు ఎన్ని చేశారు, టైఫాయిడ్, షుగర్, సిబిపి తదితర టెస్టులన్నీ చేస్తున్నారా అని ప్రశ్నించారు. వైద్యులు, సిబ్బంది సమాధానాలకు సంతృప్తి చెందారు. డెంటల్ డాక్టర్ కూడా ఉన్నారని తెలియడంతో, దంత పరీక్షలు, చికిత్స నిర్వహిస్తున్నారు అని ప్రశ్నించారు.

అనంతరం స్త్రీల ప్రసూతి వార్డు, మేల్ వార్డు, ఫిమేల్ వార్డు, ఆయుష్ క్లినిక్, ల్యాబ్, రక్త పరీక్షల గది, మరమతుల్లో ఉన్న స్త్రీల మరుగుదొడ్లు, తదితర విభాగాలను అన్నింటిని స్వయంగా పరిశీలించి, చికిత్సను పొందుతున్న రోగులతోను, ప్రసూతి మహిళల తోనూ మాట్లాడారు. హాస్పిటల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, వైద్యులు బాగా చికిత్స చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రోగులు కూడా ఆసుపత్రి నందు అందిస్తున్న సేవలు పై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్యులతో మాట్లాడుతూ హాస్పటల్ అభివృద్ధి కమిటీ ఉందా అని ప్రశ్నించారు, లేదని చెప్పడంతో వెంటనే హాస్పిటల్ అభివృద్ధి కమిటీ నియమించాలని ఆదేశించారు. హెచ్ డి ఎస్ ఫండ్స్ ను హాస్పటల్ అభివృద్ధికి ఖర్చు చేయాలని తెలిపారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలు, అవసరమైన వైద్యులు ఉన్నారని సంతృప్తిని వ్యక్తం చేస్తూ, క్షేత్రస్థాయి వైద్య సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను వివరించాలని, తద్వారా వారు సి హెచ్‌సిలో అందిస్తున్న సేవలపై ప్రజలలో అవగాహన కలిగిస్తారన్నారు. సిహెచ్సిలో పీడియాట్రిషియన్, గైనకాలజిస్ట్, ఫిజియోథెరపీ, ఎనస్థీషియా, ఎమ్.ఎస్ జనరల్, డెంటల్, జనరల్ సర్జన్, ఆయుష్, తదితర విభాగాల డాక్టర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిహెచ్సి సందర్శన సందర్భంలో ఆర్డీవో దాసిరాజు,డి సి హెచ్ ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, సిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.రాంబాబు, తహసిల్దార్ జి.అనిత కుమారి,వివిధ విభాగాల వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

కష్టపడ్డ వారికే రెసిడెన్షియల్ పాఠశాలల్లో అవకాశాలు

విశాలాంధ్ర -పెనుగొండ: బాగా చదివిన వారికే రెసిడెన్షియల్ పాఠశాలల్లో అవకాశాలు వస్తాయని, కష్టపడి,అర్థం చేసుకుని చదివి, జీవితంలో క్రమశిక్షణతో మెలగాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యార్థులకు సూచించారు. పెనుగొండ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం ఆచంట పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలు ఎవరన్నా రక్తహీనతతో ఉన్నారా, డ్రింకింగ్ వాటర్ ఏం ఉపయోగిస్తున్నారు, పిల్లల చిక్కి తింటున్నారా, పిల్లలకి ఏం మెనూ ఇస్తున్నారు, హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేస్తున్నారా, ప్రతిరోజు ఆరోగ్య పరీక్షలు జరుగుతున్నాయా, డ్రింకింగ్ వాటర్ శాంపిల్స్ సేకరిస్తున్నారా, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కిట్ ను పిల్లలకి అందజేశారా, దుప్పట్లు అందరికీ ఉన్నాయా ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బాగా చదివే వారికే రెసిడెన్షియల్ పాఠశాలలో అవకాశాలు వస్తాయన్నారు. తల్లిదండ్రులను బాగా చూసుకోవాలన్నారు. మంచిగా ఆడుకోవాలని, అనవసర విషయాల జోలికి వెళ్లకూడదని హితువు పలికారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి విద్యార్థికి పూర్తిగా చేరాలని స్పష్టం చేశారు. 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా

సంభాషిస్తూ చదువే మీ భవిష్యత్తు అని, అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. చివరిగా ఓజోన్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఒలింపియాడ్ జాతీయ స్థాయి డ్రాయింగ్ పోస్టర్ మేకింగ్ పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు పతకాలు, సర్టిఫికెట్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దాసిరాజు, తహసిల్దార్ జి.అనిత కుమారి, స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.సుభాషిణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

అసిస్టివ్ టెక్నాలజీ లేబోరేటరీ దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

విశాలాంధ్ర -భీమవరం: అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ విష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాల అసిస్టివ్ టెక్నాలజీ లేబోరేటరీలో రూపొందించిన సాంకేతిక సహాయక ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు.

ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ కె. మధు మూర్తి, గౌరవ అతిధిగా విచ్చేసిన సెంటర్ ఫర్ విజువల్లీ ఛాలెంజెడ్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ యు.వి. రమణ రాజు మాట్లాడుతూ మస్సాసుట్ సహకారంతో అసిస్టివ్ టెక్నాలజీ లేబోరేటరీలను కళాశాలలో స్థాపించి, సాంకేతిక విజ్ఞాన్ని, ఆవిష్కరణలను సమాజ సేవ నిమిత్తం ఉపయోగపడేలా విద్యార్థులను ప్రోత్సహించి, ఇటువంటి అసిస్టివ్ టూల్స్ ను వికలాంగులకు అవసరమయిన ఉపకరణాలు ప్రతి సంవత్సరం ఉచితంగా పంపిణీ చేయడమనేది చాలా అభినందించదగ్గ విషయమన్నారు. విద్యార్థి దశ నుండే సామజిక బాధ్యతతో విష్ణు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు కృషిని వారు అభినందించారు. సమాజంలోని సామాజిక సమస్యలను గుర్తించి, వాటికీ సరైన సాంకేతిక పరిష్కారాన్ని కనుగొనాలని, ఎందుకంటే సమస్యలు మన వద్దకు రావని, మనమే సమాజంతో మమేకవ్వడం ద్వారా మాత్రమే వాటిని గుర్తించగలమని వారు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో విష్ణు కళాశాలల యొక్క వినూత్న ఆధునిక సాంకేతిక కృషి, సృజనాత్మకత మేళవింపుతో సమాజానికి ఉపయోగపడే వివిధ రకాల సాంకేతిక పరికరాకారాల తయారీ, కేవలం మన ప్రాంతానికే పరిమితం కాకుండా, వివిధ ప్రాంతాల విద్యార్థులకు, లబ్దిదారులకు కూడా లాభాన్ని చేకూర్చే విధంగా విష్ణు కళాశాల ఒక యూనివర్సిటీగా రూపాంతరం చెందాలని వారు ఆకాంక్షించారు. కార్యమంలో భాగంగా అతిధుల చేతుల కె. విజయ లక్ష్మి కి సుమారు రూ. 1,20,000 విలువైన ట్రై బైక్‌ను, భీమవరం, రాజమండ్రికి చెందిన సెంటర్స్ ఫర్ విజువల్లీ ఛాలెంజెడ్‌లో చదువుతున్న విద్యార్థులకు, ఈ-స్టిక్ లు, ప్రపంచ, భారతదేశ మరియు ఆంధ్ర రాష్ట్ర ఎలక్ట్రానిక్ మ్యాప్స్, మెడికల్ డిస్పెన్సెర్, ఆబ్జెక్ట్ డిటెక్షన్, లాంటి వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలను, ఇతర ఉపయోగకర పరికరాలను ఎంపిక చేసిన లబ్దిదారులకు ఉచితంగా పంపిణీ చేశారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి.విష్ణు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్స్, క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాల్స్, వైస్-ప్రిన్సిపాల్స్, డీన్స్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్జీజివోస్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర -భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా ఎన్జీవో అసోసియేషన్ అడ్ హక్ కమిటీ చైర్మన్ గా ఉదిసి వెంకట పాండురంగారావు, కన్వీనర్‌గా పోతన సుకుమార్, ఫైనాన్స్ మెంబెర్‌గా అల్లూరి శ్రీనివాస రాజు, సభ్యులుగా ఎంఆర్కెరాజు, దేవాబత్తుల నాగ దేవి, ఇంజేటి రమేష్, సుంకర వెంకటేష్ ఎంపిక య్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యా సాగర్ మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్స్ అనేకం గత ప్రభుత్వం నుంచి

పేరుకొని పోయాయన్నారు. ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడానికి ఏపీ ఎన్జీవో సంఘం బాధ్యత తీసుకొంటున్నదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సుమారు 11,000 కోట్ల రూపాయలు ఉద్యోగుల ఖాతాలో జిపిఫ్..ఏపీ జి ఎల్.ఐ.. రిటైర్ అయిన ఉద్యోగుల కు ఇప్పించడటంలో, సి పి ఎస్ ఉద్యోగుల కి పెండింగ్ బకాయిలు సుమారు 3,200 కోట్ల రూపాయలును ప్రాన్ అకౌంట్స్ లో జమ చేసేలా కృషి చేసిన సంఘం ఏపీ ఎన్జీవో సంఘం అని సాగర్ ఉద్ఘాటించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపి మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని సభ కి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 70 సంవత్సరాలు గా ఉద్యోగుల కోసం శ్రమిస్తూ అనేక ఆర్థిక ప్రయోజనాల అందించిందని తెలిపారు. భీమవరం పాత బస్ స్టాండ్ నుంచి బైక్ ర్యాలీతో పెద్ద ఎత్తున ఉద్యోగులు త్యాగరాజ భవన్ వరకు రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి.రమణలను ఉద్యోగులు తోడ్కొని వెళ్ళి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెనుమరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శులు, శివ ప్రసాద్, రాం ప్రసాద్, జె ఏ సి నాయకులు ఆర్ ఎస్ హరనాథ్, రాష్ట్ర ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాము శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రమణా రెడ్డి, రాష్ట్ర విమెన్ వింగ్ ఉపాధ్యక్షురాలు తోట కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, వృద్ధులకు రగ్గుల పంపిణీ

విశాలాంధ్ర-మండవల్లి: కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ పుట్టినరోజును పురస్కరించుకుని బుధవారం లింగాల గ్రామంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రజల సంక్షేమం పట్ల ఎప్పుడూ ముందుండే నేతగా పేరుగాంచిన డాక్టర్ కామినేని

జన్మదినాన్ని సార్థకంగా మార్చేందుకు స్థానిక సర్పంచ్ బోయిడి ధానలక్ష్మి సురేష్ బాబు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.సర్పంచ్ ఆర్థిక సహకారంతో లింగాల జెడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. విద్యార్థులు క్రీడల్లో మరింత ప్రావీణ్యం సంపాదించాలని, గ్రామం నుండి కూడా మంచి క్రీడాకారులు వెలుగులోకి రావాల్సిన సమయం వచ్చిందని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని నిరుపేద వృద్ధులకు రగ్గులు అందజేశారు. చలికాలంలో వృద్ధులకు రగ్గులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఇది సేవా కార్యక్రమానికి మంచి ఉదాహరణగా నిలుస్తుందని గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ నాయకులు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

భద్రాచలం-కొవ్వూరు రైల్వే లైన్ త్వరగా పూర్తి చేయండి : రైల్వే మంత్రికి ఎంపీ విజ్ఞప్తి

విశాలాంధ్ర - ఏలూరు: తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విశాఖ మధ్య దాదాపు 150 కిలోమీటర్ల దూరం తగ్గించి, నాలుగు ఎస్సి అసెంబ్లీ నియోజకవర్గాలు, మూడు ఎస్టి అసెంబ్లీ నియోజకవర్గాలను అనుసంధానం చేస్తూ వెళ్లే అత్యంత ముఖ్యమైన భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ పనులను త్వరగా చేపట్టాల్సిందిగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ, భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ కు సంబంధించి డీపీఆర్ సిద్ధమైందని అధికా రులు చెబుతున్నారని, దానిపై త్వరగానే నిర్ణయం తీసుకొని పనులు వెంటనే మొదలుపెట్టే విధంగా రైల్వే అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఒక లేఖను కేంద్ర మంత్రికి అందించారు. ఈ రైల్వే

లైన్ కోసం అవసరమైన భూమిని ఉచితంగా అందించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఆర్థిక వనరులు తక్కువగా ఉన్న కారణంగా 100 శాతం రైల్వే నిధులతో ఈ ప్రాజెక్టు చేపట్టాలని కోరిన విషయాన్ని కూడా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన లేఖలో గుర్తుచేశారు. అదేవిధంగా ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే మంజూరైన 11 ఆర్వోబీ/ ఆర్యూబీల పనులను కూడా త్వరగా మొదలు పెట్టాలని కోరుతూ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మరో లేఖ అందించారు. భీమడోలు, కైకరం, చేబ్రోలు, ఉంగుటూరు, ఏలూరు పవర్ పేట, పంగిడిగూడెం, సీతంపేట, పూళ్ల, బాదంపూడి గ్రామాల్లో లెవెల్ క్రాసింగ్ రైల్వే లైన్లు ఉన్నాయన్నారు. ఈ రైల్వే గేట్ల వద్ద ఆర్వోబీలతో పాటు, వట్లూరు గేట్ సమీపంలో అండర్ పాస్ లేకపోవటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వట్లూరు, సౌరిపురం, హౌసింగ్ బోర్డు కాలనీల ప్రజలు, సమీప కాలేజీల విద్యార్థుల విజ్ఞప్తి మేరకు ఆర్యూబీ నిర్మాణం కూడా త్వరగా చేపట్టాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్వోబీల విషయాన్ని గతంలో అనేకసార్లు కేంద్రం దృష్టికి తీసుకువచ్చిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. అయినప్పటికీ పనులు మొదలు పెట్టడం ఆలస్యం అవుతున్న కారణంగా ఈ విషయాన్ని పరిశీలించి ప్రాధాన్యత ప్రాతిపదికన పనులను త్వరగా పూర్తిచేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైల్వే మంత్రి వైష్ణవ్ ను కోరారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామం నుండి తుమ్మలగుంటపాలెం వరకు సుమారు 25 లక్షల రూపాయలతో 250 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణానికి పాలకోడేరు జడ్పీటిసి వేగేశ్న లక్ష్మీ తులసి బుధవారం భూమి పూజ

చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలోని లింకు రోడ్లన్నీ సీసీ రోడ్లు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త సుబ్రహ్మణ్యం, గ్రామ మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రాజు, పడమట బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థిని

విశాలాంధ్ర -భీమవరం: తమ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో సైతం రాణిస్తుండటం హర్షణీయమని ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పప్పుల అరవిందస్వామి పేర్కొన్నారు. కళాశాల విద్యార్థిని బి. ఏసుమణి ఇటీవల దుద్దుకూరులో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టు సెలక్షన్స్ లో సీనియర్, జూనియర్, యూత్ విభాగాల్లో స్థానం

సంపాదించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గోపన్నపాలెంలో జరిగిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వాలీబాల్ జట్టు సెలక్షన్స్ కు ఎంపికయ్యిందని ప్రశంసించారు. కోచ్ టీ.నాగరాజును, వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ ఎస్.డి.వి.సత్యనారాయణను పలువురు అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, ఎల్.నరసింహారావు, జి.ఉమామహేశ్వరి, జి.ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

గౌరవ వేతనంతో ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర- పాలకోడేరు : తాత్కాలిక పద్ధతిలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులను 5 నెలల కాలానికి భర్తీ చేయుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు మండల విద్యాధికారి పెనుమత్స వెంకట శివ నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. దీనికి సంబంధించి స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో నెలకు రూ.12,500 , సెకండరీ గ్రేడ్ టీచర్ కేటగిరీలో నెలకు రూ.10,000 గౌరవ వేతనము చెల్లించబడుతుందని, పాలకోడేరు మండలంలో మోగల్లు ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ కి సంబంధించి హిందీ పండిట్ కి అర్హత కలిగి ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 3 నుండి 5వ తేదీ వరకు పూర్తిచేసిన దరఖాస్తులు నేరుగా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని, దరఖాస్తుఫారంలు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

రైతన్న మీకోసం పై కార్యాచరణ సమావేశం

విశాలాంధ్ర- పాలకోడేరు :రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం పై కార్యాచరణ సమావేశం పాలకోడేరు రైతు సేవ కేంద్రం మండల వ్యవసాయాధికారిణి బి.సంధ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 5

సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 5 విధానాలు అయిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వం నుంచి మద్దతు గురించి రైతులకు క్లుప్తం గా వివరించే దిశగా కార్యచరణ చేపడుతున్నట్టు తెలిపారు. .ఈ కార్యక్రమంలో పాలకోడేరు సొసైటీ అధ్యక్షులు కొత్తపల్లి నాగరాజు , డిప్యూటీ తహసీల్దార్ ఎమ్. రఘు, సొసైటీ కార్య నిర్వహణ అధికారి నరసింహారాజు మరియు రైతులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు టి నరసాపురం విద్యార్థులు

విశాలాంధ్ర-టీ నరసాపురం: జాతీయ స్థాయి క్రికెట్, రగ్బీ పోటీలకు టీ నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి ఎల్ స్వామి తెలిపారు. స్థానిక పాఠశాలలో క్రికెట్, రగ్బీ పోటీల్లో విజేతలకు అభినందన సభ బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ నవంబర్ 29,30 డిసెంబర్1వ



తేదీల్లో కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ క్రికెట్ అండర్-14 విభాగంలో కాసగాని సాయి దీపక్, బి పవన్, రగ్బీ అండర్-17 విభాగంలో బి దయాకర్ ఉత్తమ ప్రతిభ కనబర్చి త్వరలో జమ్మూ కాశ్మీర్, ఒరిస్సా రాష్ట్రాల్లో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాటు వారికి శిక్షణ ఇచ్చిన పి డి అడపా రామకృష్ణను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఎం జయబాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎం. లక్ష్మణరావు, కెవి నారాయణ, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చినిమిలి పరామర్శ

విశాలాంధ్ర -భీమవరం టౌన్: భీమవరం వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి చిన్ని మిల్లి వెంకట రాయుడు, బుధవారం ఇటీవల హార్ట్ సర్జరీ చేయించుకున్న భీమవరం 24వ వార్డు చెందిన సీనియర్ వైఎస్సార్సీపి నాయకులు కోయ శ్రీనివాస్ మూర్తిని వారి గృహం వద్ద పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు అడపా బాబ్జి,గుద్దాటి రామాంజనేయులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-టీ నరసాపురం: టి నరసాపురం భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారులు టీ రామ్మూర్తి, ఎస్ కళ్యాణి లు మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు వినియోగించుకోవాలని వారు తెలిపారు. ప్రత్యేక అవసరాలు



కలిగి పిల్లల్లో దాగి వున్న నైపుణ్యాన్ని గుర్తించి సామాన్య పిల్లలతో పాటు ప్రోత్సహించాలి అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిక్కీ ఐఇఆర్పీ లు కె రాజు, జె. పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కాకి లక్ష్మి సెంట్రల్ ట్రైబల్ మినిస్టర్ జువల్ ఓరం ను కోరినట్లు లక్ష్మి తెలిపారు. మంగళగిరి లో జరిగిన 6 వ ఉద్భవ్ 2025 జాతీయ స్థాయి సాహిత్య సాంస్కృతిక

కార్యక్రమంలో ఆమె పాల్గొనగా జువల్ ఓరంను మర్యాదపూర్వకంగా కలుసుకొని గిరిజన గ్రామాలను, షెడ్యూల్ ఏరియా మండలాల్లో ఉన్న గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో సరైన వసతులు కల్పించాలని ఆమె పలు సమస్యలను ఆయనకు తెలపడం జరిగిందని పేర్కొన్నారు.

వృద్ధుడిపై పిచ్చికుక్క దాడి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పిచ్చికుక్క వృద్ధుడు పై దాడి చేసిన సంఘటన మండలంలో గవరవరం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దారిన పోయే వృద్ధుడిపై పిచ్చికుక్క దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలై రక్తస్రావంతో కొట్టుమిట్టాడాడు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సుమారు వారం వ్యవధి లో దాదాపు యాభై మంది వరకు పిచ్చి కుక్క కాటుకు గురయ్యారని స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కలపై తమ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.